VISALAANDHRA, VIJAYAWADA -4' Phone 376 * * * Regd No. H-203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 325] విజయవాడ • 10-2-1965 బుధవారం [4 పేజీలు 8 పై.

మా స్టాకిస్టులుగా నుండుటకు మీ కిష్టమేనా

శుభవార్త!
రేపటినుంచి ప్రారంభం
శ్రీమాతాకాఫీహౌస్
బ్రాహ్మణ భోజన, కాఫీ, విశ్రాంతిభవనము
(గాంధీనగరంలోని లోగడ శేకిపీమహల్‌నందు)
అనుభవజ్ఞులైన పనివారలతో బ్రాహ్మణ భోజన, కాఫీ, ఫలహారములు పరిశుభ్రముగా తయారు చేయబడును. ఒకసారి దయచేసిన మీకే తెలియును.
ప్రో॥ అట్లూరి పరమాత్మ

'ఉ॥వియత్నాంపైదురాక్రమణనుచూస్తూఊరుకోము'

ఈవిషయమై ఎట్టి సందేహమూ అక్కరలేదని సోవియట్ ప్రభుత్వ ప్రకటన

ఉత్తరవియత్నామ్ భద్రతకై మిత్రదేశాలతో కలిసి తగుచర్యలు తీసుకోగలమని స్పష్టీకరణ

, ఫిబ్రవరి 9

వియత్నాం పరిణామాలను ఉపేక్షించడానికి వీల్లేదు. ఉత్తరవియత్నాంకు భద్రత చేకూర్చేటందుకూ, వారి రక్షణ పాటవాన్ని పటిష్టం గావించేటందుకు తాము తమ మిత్రదేశాలతో కలిసి అదనపు చర్యలు తీసుకోక తప్పని పరిస్థితి ఉత్పన్నమైంది అని సోవియట్ ప్రభుత్వం నిన్న రాత్రి ఒక ప్రకటన చేసింది.

"ఉత్తర వియత్నాంపై విమాన దాడులు జరుగుతున్న బాహాటమైన యుద్ధ కవ్వింపు దర్యాప్తే. సోవియట్‌యూనియన్ తన సోదర సోషలిస్టు రాజ్యంపట్ల, తన అంతర్జాతీయ బాధ్యతలను నిర్వర్తించితీరుతుంది" అని యీ ప్రకటనలో వుంది.

చైనా ప్రకటన

దక్షిణ వియత్నాం యుద్ధాన్ని విస్తరింపజూస్తున్నదని చైనా ప్రజారిపబ్లిక్ ప్రభుత్వం నిన్నరాత్రి విడుదల చేసిన ఒక ప్రకటనలో అమెరికాను తీవ్రంగా విరచించింది.

ఉత్తరవియత్నాంపై జరిగే దాడిని తమపై జరిపిన దాడిగానే ఎరిగితీస్తామని వ్యవచేసింది. "85 కోట్ల చైనా ప్రజలు యీ దాడుణాన్ని చూస్తూ వూరుకోరు, వారు రంగంలో దుముకడానికి సిద్ధంగా వున్నారు. ఉత్తర వియత్నాంకు కర్కశుణా తోడ్పడ్డం సోషలిస్టు రాజ్యాలన్నింటి అంతర్జాతీయ విధి' అని ఆ ప్రకటనలో చెప్పబడింది.

"పచ్చి దురాక్రమణ"

దివాన్ చమన్‌లాల్ ఖండన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా సాగిస్తున్న విమానదాడులు పచ్చి దురాక్రమణదర్యాప్తు మరొకటికాదని అంటిస్తూ, భారత శాంతి సంఘం అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు శ్రీ దివాన్ చమన్‌లాల్ నేడొక ప్రకటనచేశారు.

అమెరికా దర్యాప్తు ఆగ్నేయాసియాలో పరిస్థితిని విషమింప చేస్తున్నవని అంటిస్తూ ఆసియా, ఆఫ్రికా సౌహార్ద భారత సంఘ అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు డాక్టరు తారాచంద్ నేడొక ప్రకటన చేశారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా దాడుల కొనసాగింపు

హానోయ్, ఫిబ్రవరి 8

అమెరికా, దక్షిణ వియత్నాం విమానాలు ఉత్తర వియత్నాంపై నేడు కూడా దాడులు జరిపాయి

నేడు ఉత్తర వియత్నామ్‌పై దాడి చేసిన శత్రువిమానాలలో మూడింటిని నేలకూల్చినట్టు "టాస్" వార్తా సంస్థ హానోయ్ విలేకరి తెలుపుతున్నాడు

నేటి మధ్యాహ్నం ఈ దాడి జరిగింది. ఈ దాడిలో అమెరికా, దక్షిణ వియత్నామ్ సైనిక విమానాలు పాల్గొన్నాయి.

నిన్న శత్రు విమానాల అగ్నివర్షానికి గురియైన ఉత్తర వియత్నామ్ పట్టణం డాంగ్ హోయ్‌పైనే నేడు కూడా శత్రువులు బాంబులు వేశారు.

సోవియట్ ప్రధాని కొసిగిన్ ఉత్తర వియత్నామ్ రాజధాని హానోయ్‌లోవున్న సమయంలో అమెరికా యు లా విమానదాడులు సాగించటం తీవ్రమైన కవ్వింపు దర్యాప్తుగా రాజకీయ పరిశీలకులు పరిగణిస్తున్నారు.

పది అమెరికా విమానాలకూల్చివేత

హానోయ్, ఫిబ్రవరి 8

ఉత్తర వియత్నామ్‌పై గత 48 గంటలుగా దాడులు సాగిస్తున్న అమెరికన్ విమానాలలో ఇంతవరకు మొత్తం పదింటిని తాము నేలకూల్చామని ఉత్తర వియత్నామ్ సైనికశాఖ ప్రకటించింది.

ఈనేల దాడిజరిపిన వాటిలో రెండింటిని కూల్చివేశారు.

దక్షిణ వియత్నామ్ సైనిక దళమొకటి పూర్తిగా హతం

సైగాన్, ఫిబ్రవరి 8

దక్షిణ వియత్నాం మధ్యభాగంలో సైగాన్ ప్రభుత్వం సైనిక దళాన్నొకదానిని వియట్‌కాంగ్ గెరిల్లాలు చుట్టుముట్టి హతమార్చినట్టు తాజావార్తలు తెలుపుతున్నవి.

ఈ సైనిక దళాన్ని రక్షించడానికి ఆరు సైటర్ విమానాలను పంపారు, కాని, లాభంలేక పోయింది.

ఈ సైనిక దళం చిక్కుకు పోయిన చోటుకు అదనపు కాల్బలాన్ని పంపుదామంటే చీకటి పడినదని సైగాన్ ప్రభుత్వ వర్గంవారు సాకు చూపెడుతున్నారు.

అమెరికా దురాక్రమణ దారుల ఆటు కట్టించండి

జెనీవా సభకు ఉత్తర వియత్నామ్ ప్రభుత్వ అభ్యర్థన

హానోయ్, ఫిబ్రవరి 8

అమెరికా దురాక్రమణదారుల ఆటలు కట్టించ వలసిందిగా ఉత్తర వియత్నామ్ నేడు జెనీవా సభ రాజ్యాలకు విజ్ఞప్తి చేసింది.

సోషలిస్టు దేశమైన ఉత్తర వియత్నామ్‌పై అమెరికా దురాక్రమణ దారులు దాడిచేస్తే యావత్తు సోషలిస్టు ప్రపంచం నుంచి ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వస్తుందనికూడా ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం హెచ్చరించింది.

ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం నేడు హానోయ్‌లో జారీ చేసిన ప్రకటనలోని ముఖ్యాంశాలు ఇవి :

అమెరికన్ సామ్రాజ్యవాదులు అంతర్జాతీయ న్యాయసూత్రాలను ఉల్లంఘిస్తూ, ఉత్తర వియత్నామ్ భూభాగంపై విమాన దాడులు సాగిస్తున్నారు. ఈ యుద్ధ దర్యాప్తు తీవ్రమైనది.

దక్షిణ వియత్నామ్‌కు అమెరికా అదనపు బలాలను తరికిస్తున్నది.

అమెరికన్ సామ్రాజ్యవాదులు ఎన్ని తంటాలు పడినా, దక్షిణ వియత్నామ్‌లో పైగా పరాజయం వారికి రాసిపెట్టివుంది.

అమెరికా బెదిరింపులకు ఉత్తరవియత్నామ్ వీరప్రతాపీకం భయపడడం కల్లి.

అమెరికా సామ్రాజ్యవాదులు అవలంబించిన తాజా దురాక్రమణ దర్యాప్తు ప్రపంచ ప్రజాపీకం ముక్తకంఠంతో అందించగలదన్న నమ్మకం ఉత్తర వియత్నామ్ ప్రజలకు వున్నది. అనదలవున్న ఉత్తర వియత్నామ్ ప్రజలకు ప్రపంచంలోని ప్రగతిశీల శక్తులందరూ పూర్తిగా లభించగలవని తాము గట్టిగా విశ్వసిస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు

అమెరికా దురాక్రమణదాడుల ఆటలు మెర్పడ కుండా వివారించడానికి సోవియట్ ప్రధాని కొసిగిన్, అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌లు శక్తివంచనలేకుండా కృషిచేయాలని ప్రధాని లార్డ్‌హరూల్ శాస్త్రి నేడు లండన్‌లో అంతర్జాతీయ వాణిజ్య మండలి మహాసభను ప్రారంభిస్తూ విజ్ఞప్తి చేశారు.

ఆగ్నేయాసియాలో పరిణామాలు భారత దేశానికి తీవ్రమైన ఆందోళన కలిస్తున్నవని ఆయన అన్నారు.

సోవియట్, అమెరికా దేశాల నాయకులు సాధ్యమైనంత త్వరలో సమావేశమై తప్పులు జరకుండా కూడా శ్రీ శాస్త్రి విజ్ఞప్తి చేశారు

వియత్నాంలో ఉభయత్రా వచ్చిన పరిణామాలవల్ల భారత ప్రభుత్వం తన "తీవ్ర ఆందోళన"ను తెలియజేస్తూ, యీ పరిణామాలు, విధ్వంసకర ఫలితాలను తెచ్చిపెట్టగల పూర్తియుద్ధానికి దారితీసే ప్రమాదం వుంది' ని తెలియజేసింది. ఆసియా ఖండస్థమైన భారత దేశానికి, భారత ప్రజలకు ఇదెంతో ఆందోళన కల్గించే విషయమని యీ ప్రకటన వివరించింది.

యుద్ధనివారణ జరగాలి

"ఆసియాలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ కూడా శాంతిప్రయోజనం దృష్ట్యా వియత్నాంలో యుద్ధం నివారింపబడాలి. ఈ సంఘర్షణ మరింత ఉధృత మవకుండా శాంతి కాముక దేశాలన్నీ తమ శాయశక్తులా కృషిచేయాలి. వియత్నాం సమస్య శాంతియుత పరిష్కారానికై చర్యలు తీసుకోవాలి.

1954 1962 నాటి జెనీవా ఒప్పందాలలో నూచితమైన విధంగా ఇండో చైనా రాజ్యాలు బైటినుండి ఎలాంటి జోక్యమూ లేకుండా స్వతంత్రాన్ని అనుభవించేలా కృషి చేయాలి" అని యీ ప్రకటనలో విజ్ఞప్తి చేయబడింది.

జెనీవాసభ రాజ్యాలకు విజ్ఞప్తి

భారతప్రభుత్వం యీ ప్రకటన ప్రతులను జెనీవా సభలో పాల్గొన్న రాజ్యాలన్నింటికీ పంపుతుందని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఆగ్నేయాసియాలో శాంతికి విఘాతం కలగకుండా జెనీవా సభ సహాధ్యక్ష రాజ్యాలైన బ్రిటన్, సోవియట్ యూనియన్‌లు, ఇతర జెనీవాసభరాజ్యాలు తక్షణం, గట్టిదర్యాప్తు తీసుకోవాలనివారు ఆ ప్రకటనలోవిజ్ఞప్తిచేశారు

ఉత్తర వియత్నామ్ ప్రభుత్వ పత్రిక హెచ్చరిక

ఉత్తర వియత్నామ్ ప్రభుత్వ పత్రిక 'నహన్‌దాన్' అమెరికా విమాన దాడులపైనే దొక సంపాదకీయం వ్రాస్తూ దక్షిణ వియత్నామ్‌లో వియట్‌కాంగ్ సైనికులు తీస్తున్న దెబ్బలకు ప్రతీకారంగా ఉత్తర వియత్నామ్‌పై విమాన దాడులకు ఉపక్రమించడం యుద్ధాన్ని విస్తరింప చేసే దుష్టబుద్ధి తప్ప మరొకటికాదని నిమర్శించింది.

అమెరికా కొరియాతో తలగోక్కొనడం మంచిది కాదని, ఆత్మహత్యా సదృశ్యమైన ఈ దురాక్రమణ దర్యాప్తు వెంటనే స్వస్తి చెప్పక పోతే అమెరికా దాపు దెబ్బ తినవలసి వస్తుందని ఆ పత్రిక హెచ్చరించింది.

బెదిరింపులకు లొంగరట?

జాన్సన్ కవ్వింపుధోరణి

వాషింగ్టన్, ఫిబ్రవరి 8

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ యీ రోజు వియత్నాం పరిణామాల గురించి తన ప్రధాన సంపాదాదులలోనుదీర్ఘంగామంతనాలజరిపారు. అమెరికా కాంగ్రెస్‌లో ఉభయపార్టీల సభ్యులిచ్చిన జాతీయ భద్రతా సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆ సమావేశం ముగియగానే బైటకువచ్చి పత్రికలవారితో, "ఎలాంటి బెదిరింపులకైనా సరే గట్టి సమాధానం ఇస్తాం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను రక్షించి తీరుతాం" అంటూ చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం

త్రిచూర్‌లో ఫిబ్రవరి 20 న

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఫిబ్రవరి 20 వ తేదీన త్రిచూర్‌లో భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం ప్రారంభమవుతుంది.

ఈ సమావేశంలో కేరళ ఎన్నికలను గురించి చర్చిస్తారు. మాస్కోలో జరిగే ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభ సన్నాహక సంప్రదింపుల సమావేశానికి పంపవలసిన ప్రతినిధివర్గాన్ని నిర్ణయిస్తారు

ఐరాస జనరల్ అసెంబ్లీ పునస్సమావేశం

ఒకవారం తర్వాత

35 నిముషాలపాటు

ఐరాస, ఫిబ్రవరి 9

అర్థిక సంక్షోభం వలిత గా ఐరాస జనరల్ అసెంబ్లీ ఇటీ మించు ప్రతిష్టంభనలో పడింది. శుక్రవారంనాడు సమావేశం జాయిదా పడవచ్చునని, సెప్టెంబరు వరకూ మరల సమావేశాలుండవని రాజకీయ వేత్తలు చెప్తున్నారు.

నిన్నను సమావేశం 35 నిముషాలపాటు మాత్రం జరిగింది. వారంరోజుల ఈ మధ్య జరిగిన సమావేశం అదే. దానిలో కార్యదర్శి యూథాంట్ మాట్లాడుతూ, శాంతి స్థాపన కార్యక్రమాలు [illegible] జరగాలంటే ఐదుగురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పడుట ఏవద్దతి ననుసరించాలో సభ్యులందరూ గట్టిగా ఆలోచిస్తున్నారని నమ్ముతున్నానన్నారు

ఐరాస ఆర్థిక, నియమావళి సంక్షోభానికి మూలం కాంగో మధ్యప్రాచ్యాలలో శాంతి స్థాపనకి తీసుకొన్న దర్యాప్తులకయిన అప్పులేనని ఆయన అన్నారు.

దానిని సమగ్రంగా పరిశీలించే అందుకై ఒక కమిటీని రూపొందించాక అసెంబ్లీ వాయిదా పడాలనేది ప్రతినిధి వర్గాలలో ప్రబలితంగా వున్న అభిప్రాయం." అన్నారు, యూథాంట్ దని నేనుఅర్థిస్తున్నాను"

పరిణామాలను ఎదుర్కోడానికి చైనా సంసిద్ధత

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 9

ఆగ్నేయాసియాలో సంపూర్ణతలను విస్తరించేందుకు అమెరికా జరుపుతున్న వన్నాగాలను ఎదుర్కోవడానికి చైనా 'సర్వ సన్నద్ధం'గా వుంది అని నవచైనా వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

"అప్పులు పేరుకుపోతే, దక్షవడీతో అసలూ-వడీరెండూకలిపి చెల్లించకతప్పదు," అంటూ పీపుల్స్‌డెలీ రాసిన సంపాదకీయాన్ని ఆ సంస్థ ప్రస్తావించింది.

"చైనా ప్రజలం, చెప్పినంతాచేసిమూపెట్టాం. అమెరికన్ సామ్రాజ్యవాదుల్ని హెచ్చరిస్తున్నాం."

"మీరు హద్దు మీరుతున్నారు. ఇండోచైనాలో మీకున్న కొద్ది బలంతోనే మీరు ఆగ్నేయాసియాలోనూ, దూరప్రాచ్యంలోనూ యుద్ధాన్ని విస్తరింప జూస్తున్నారు.

"స్పష్టంగా చెబుతున్నాం. మేము పోరాటానికి సర్వసన్నద్ధంగా వున్నాం. మీరుగనుక యుద్ధం చేయక తప్పనిపరిస్థితి కల్గిస్తే మీకు గట్టి చెంపపెట్టు తప్పదు" అని చెబుతున్నాం అని ఆ పత్రిక రాసింది.

ప్రజాప్రదర్శనలు

పెకింగ్, ఫిబ్రవరి 9

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా సామ్రాజ్యవాదులు సాగిస్తున్న దురాక్రమణ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ పెకింగ్‌లో నిన్నా, నేడూ బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిగాయి

లక్షలాది ప్రజలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

నేడు పెకింగ్ వీధులలో రహదారి బంద్ అయిపోయింది. వియత్నాం సంఘీభావ వార్తలతో వార్తాపత్రికలూ, రేడియోలూ నిండి పోయాయి.

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా దురాక్రమణ అక్రమం: రస్సెల్ తీవ్ర ఖండన

లండన్, ఫిబ్రవరి 8

ఉత్తర వియత్నాంపై అమెరికా జరిపిన వైమానిక దాడులు పూర్తిగా అక్రమమూ, దురాక్రమణ పూరితమూ అని ప్రఖ్యాత బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ తీవ్రంగా ఖండించారు.

ఈ దాడిని దురాక్రమణగా ఐరాస ఖండించాలని కోరుతూ భద్రతా సంఘానికి ఆయన నే డొక లేఖ పంపారు.

ఈ దురాక్రమణ దాడులను ఐరాస ఖండిస్తుందన్న ఆశను ఆయన ఈ లేఖలో వ్యక్తంచేశారు.

ఆయన తన లేఖలో యింకా యిలాగ పేర్కొన్నారు.

"చైనా, రష్యాలతో యుద్ధం మరో ప్రమాదకరమైనది, ఇది మానవజాతిని మరో ప్రమాదానికి గురిచేస్తుంది. అందువల్ల ఈ అమెరికా దాడి వినాశకరమైనది, అక్రమమైనది.

దక్షిణ వియత్నాం ప్రజల స్వాతంత్ర్య కాంక్షను అణచివేయడానికి అమెరికా నీంద్ర తరజడి ప్రయత్నిస్తూవుంది. ఇది పాత తరహా సామ్రాజ్యవాదపద్ధతి.

అమెరికా ఏమిచేయడానికి నిర్ణయిస్తే దానిని పిరికిపందతనంతో బలపరచడంద్వారా బ్రిటిషు లేబరుప్రభుత్వం ఇలాంటి ప్రమాద భూయిష్టమైన విధానాన్ని బలపరచటం సహించరానిది. ఉత్తరవియత్నాంపై అమెరికా అరికిన దాడిని దురాక్రమణగా బరాస ఖండిస్తుందని నేను ఆశిస్తున్నాను,"

ప్రపంచంలోని ప్రతిస్రాంతం ఈ దారిని నిరసించడంద్వారా ఇది నిరోధించబడుతుం

రాష్ట్రపతి రాధాకృష్ణతో ప్రధానిశాస్త్రి భేటి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడు రాష్ట్రపతి రాధాకృష్ణను కలుసుకొని ఒక గంటసేపు వారితో సంభాషణలు జరిపారు.

యూనిట్ ట్రస్టు ప్రాంతీయకార్యాలయాన్ని మద్రాసులో తెరిచారు.

దక్షిణ కొరియాలోని అమెరికా సేనలు

టోకియో, ఫిబ్రవరి 9

దక్షిణ కొరియాలో వున్న అమెరికా, దక్షిణ కొరియాసైన్యాలను కేంద్రాలలో పర్యవేక్షిస్తూ వుండమని ఆదేశించారన్న వర్తమానం యదార్థం కాదని టోకియోలోని అమెరికన్ రాయబారి కార్యాలయం ప్రతినిధి ఒకరు నే డిక్కడ అన్నారు.

దక్షిణ కొరియాలోని సైనిక బలగాలను కదలకుండా ఉండాలని కోరలేదని శలవుపై వున్న సైనికులను తిరిగి పిలిపించలేదని కూడా ఈ సైనిక ప్రతినిధి చెప్పారు.

ఖాన్ బీరాలు

దక్షిణ వియత్నాం సర్వసైన్యాధిపతినని చెప్పుకుంటున్న జనరల్ గుయెన్‌ఖాన్ తమ ప్రభుత్వ విమానాలు నాలుగు 17 వ అక్షాంశ రేఖను ఎగువన ఉత్తర వియత్నాంలోని బిన్ రిన్ ప్రాంతంలోవున్న కొన్ని సైనికస్థావరాలపై దాడిచేశాయని ఒక వత్రికాగోష్ఠిలో చెప్పారు.

తానే యీదాడికి ప్రత్యక్షంగా పారద్యం వహించానని, తనకు సహాయంగా కొన్ని అమెరికన్ జెట్ బాంబర్లుకూడా వచ్చాయని ఆయన చెప్పుకున్నారు.

పన్నా వజ్రాలగనుల్లో దొరికిన వజ్రాలను నాలుగు రోజులు వేలంవేయగా మూడు లక్షల రూపాయలు వసూలయాయి.

విదేశాల్లో భారత్‌పై పాక్ దుష్ప్రచారం

ఆఫ్రికా, అరబ్బు దేశాలకు ప్రచార ప్రతినిధివర్గాలను పంపేందుకు సన్నాహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

అరబ్-ఆఫ్రికా దేశాలలో భారత వ్యతిరేక ప్రచారం కొనసాగించడానికి పాకిస్తాన్ సన్నాహాలు చేస్తున్నది.

కాశ్మీర్ సమస్యపై తనవైఖరిని వివరించడానికంటూ ఆఫ్రికా అరబ్ దేశాలకు వచ్చే మాసంలో పాకిస్తాన్ తన ప్రతినిధివర్గాలను పంపించుతున్నది.

భారతరాజ్యాంగ చట్టంలో, 356, 357 సూత్రాలను కాశ్మీర్‌కు వర్తింప జేయడంవల్ల పాకిస్తాన్ అధ్య తరాన్ని ఆయాదేశాలలో విపరించడమే పాక్ ప్రచార ప్రతినిధివర్గాల ఈ విదేశీయాత్ర ధ్యేయమని పాక్‌రాజధానినుంచి రిపోర్టులు చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

ఆఫ్రికా - అరబ్‌దేశాలలోని పాక్‌రాయబార కార్యాలయాలు ఇప్పటికే ఆయాదేశాలలో భారత వ్యతిరేకప్రచారం జోరుగా సాగిస్తున్నాయని విదేశాలనుండి ఇటీవల ఇక్కడికి చేరిన వర్తమానం తెలుపుతూవుంది.

ఈ రాయబార కార్యాలయాలు ఇటీవల ఈదేశాలలో విడుదలచేసిన ప్రచారసాహిత్యంలో కాశ్మీర్‌లో కాంగ్రెసు శాఖను వెనకొల్పడతి 'కాశ్మీరును - భారతీయం' చేయడానికి తలపెట్టిన దర్యాప్తుగా చిత్రిస్తూ దుష్ప్రచారం సాగించినట్లు తెలుస్తున్నది.

CRISIS!

THAT is what the newspaper industry is facing right now! Stocks of newsprint have been depleted to a dangerously low level. There is a time-lag of three to four months between allocation and delivery of newsprint. The position is so precarious that newspapers have been driven to a drastic cut in pages and use of expensive white printing paper for survival — But for how long?

AND THE REMEDY?

A REALISTIC reappraisal of the role played by newspapers in furthering the cause of national integration through unrestricted flow of news and information is necessary. A more enlightened and practical approach to the question of import controls on newsprint is urgently called for.

ISSUED BY THE INDIAN & EASTERN NEWSPAPER SOCIETY

వియత్నామ్ పరిస్థితిపై ఢిల్లీలో తీవ్ర ఆందోళన

సాధ్యమైనంత త్వరలో జెనీవా తరహా సభ జరగాలని విదేశాంగశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

విషమిస్తున్న వియత్నామ్ పరిస్థితిని గురించి చర్చించడానికి జెనీవా తరహాసభ సాధ్యమైనంత త్వరలో జరగాలని సూచిస్తూ భారత ప్రభుత్వ విదేశాంగశాఖ ఢిల్లీలో ఒక ప్రకటనచేసింది.

దక్షిణ వియత్నామ్‌లోను, ఉత్తర వియత్నామ్‌పైన జరుగుతున్న దాడులను తక్షణం విరమించాలని, జెనీవా తరహా సభను సాధ్యమైనంత త్వరలో పిల్పాటు చేయాలని, ఆప్రకటనలో సూచించారు.

పరిస్థితిని విషమింపచేసే దర్యాప్తులను ఎవరూ తీసుకోరాదని ఆ ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

ఎయత్నాంలో జరుగుతున్న సంఘటనలు గొలుసుకట్టులాగా జరుగుతూవచ్చాయి. పలుదిశలనుండి యీదేశవ్యవహారాల్లో జోక్యం సంభవించింది. అని భారతప్రభుత్వం తన ప్రకటనలో చెప్పింది.

ఇంకా ఇలా వుంది:

'అందుకని దక్షిణవియత్నాంలోనూ, ఉత్తరవియత్నాంలోగూడా, అన్ని పక్షాలనుండి కవ్వింపుదర్యాప్తు తక్షణం నిలిపివేయబడాలని భారతప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. పరిస్థితి మరింత విషమింపజేసే యెలాంటిదర్యాప్తు జరగరాదు.

ఇందువల్ల వియత్నాం సమస్యపై జెనీవా తరహాసభ యేర్పాటుకు అనువైన వాతావరణం యేర్పడుతుంది. తమ సమస్యకు శాంతియుతమైన స్థిరమైన పరిష్కారం యేర్పడ్డాని కిలాంటి సభ అవసరమని మా ప్రభుత్వము భావిస్తున్నది. ఇలాంటి సభ జరగడం గత అక్టోబర్‌లో జైరోలో జరిగిన ఆఫ్రిన రాజ్యాల ప్రకటనకు అనుగుణంగా వుంటుంది."

పెద్ద యుద్ధ ప్రమాదం

గత రెండు రోజులుగా ఉత్తర, దక్షిణ వియత్నాంలలో ఉభయత్రా వచ్చిన పరిణామాలవల్ల భారత ప్రభుత్వం తన "తీవ్ర ఆందోళన"ను తెలియజేస్తూ, యీ పరిణామాలు, విధ్వంసకర ఫలితాలను తెచ్చిపెట్టగల పూర్తియుద్ధానికి దారితీసే ప్రమాదం వుంది' ని తెలియజేసింది. ఆసియా ఖండస్థమైన భారత దేశానికి, భారత ప్రజలకు ఇదెంతో ఆందోళన కల్గించే విషయమని యీ ప్రకటన వివరించింది.

యుద్ధనివారణ జరగాలి

"ఆసియాలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ కూడా శాంతిప్రయోజనం దృష్ట్యా వియత్నాంలో యుద్ధం నివారింపబడాలి. ఈ సంఘర్షణ మరింత ఉధృత మవకుండా శాంతి కాముక దేశాలన్నీ తమ శాయశక్తులా కృషిచేయాలి. వియత్నాం సమస్య శాంతియుత పరిష్కారానికై చర్యలు తీసుకోవాలి.

1954 1962 నాటి జెనీవా ఒప్పందాలలో సూచితమైన విధంగా ఇండో చైనా రాజ్యాలు బైటినుండి ఎలాంటి జోక్యమూ లేకుండా స్వతంత్రాన్ని అనుభవించేలా కృషి చేయాలి" అని యీ ప్రకటనలో విజ్ఞప్తి చేయబడింది.

జెనీవాసభ రాజ్యాలకు విజ్ఞప్తి

భారతప్రభుత్వం యీ ప్రకటన ప్రతులను జెనీవా సభలో పాల్గొన్న రాజ్యాలన్నింటికీ పంపుతుందని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఆగ్నేయాసియాలో శాంతికి విఘాతం కలగకుండా జెనీవా సభ సహాధ్యక్ష రాజ్యాలైన బ్రిటన్, సోవియట్ యూనియన్‌లు, ఇతర జెనీవాసభరాజ్యాలు తక్షణం, గట్టిదర్యాప్తు తీసుకోవాలనివారు ఆ ప్రకటనలోవిజ్ఞప్తిచేశారు

విశాలాంధ్ర

ఉత్తర వియత్నాంపై అమెరికా దురాక్రమణ

ఉత్తర వియత్నాం భూభాగంపై అమెరికా, దక్షిణ వియత్నాం విమానాలు రెండు రోజులుగా దాడి చేస్తున్నాయి. ఆగ్నేయాసియాలో యుద్ధజ్వాలలురగిల్చి, చిచ్చుబుట్టించాలనే దురుద్దేశంతోనే అమెరికా ఈసారికొత్త కవ్వింపు చర్యలకు పూనుకున్నది.

దక్షిణ వియత్నాంతోని అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వం, ప్రజావిమోచన సేనలదాడికి తట్టుకోలేక కూలిపోనున్న ప్రతి సందర్భంలోనూ, వియత్‌కాంగ్ సేనలకు, ఉత్తర వియత్నాం సైనిక సహాయం అందిస్తున్నదని ఆరోపణ చేయటం, ఆ సాకుతో ఉత్తర వియత్నాంపై దాడి చేయటం అమెరికా విధానంగా ఉంది.

గతసంవత్సరం టోంకిన్ అఖాతంలోకి యుద్ధనౌకను పంపి, ఆ నావను ఉత్తర వియత్నాం టార్పెడోపడవలు ముంచివేశాయని ఆరోపించి, అమెరికన్ సామ్రాజ్యవాదులు, ఉత్తర వియత్నాం గ్రామాలపై దాడులు చేశారు. ప్రపంచ ప్రజాభిప్రాయం, ఒత్తిడి ఫలితంగా అప్పటికి ఆ దురాక్రమణ అంతం చేయబడ్డది.

ఈసారి, దక్షిణ వియత్నాం రాజధానిలన సైగాన్‌కు సుమారు 200 మైళ్ళు ఈశాన్యంగా వియత్‌కాంగ్ గెరిల్లాలు తీవ్రమైన దాడిచేసి పెక్కుమంది దక్షిణ వియత్నాం, అమెరికన్ సైనికులను తుడిచిపెట్టారు. 15 అమెరికన్ విమానాలు ధ్వంసమైనాయి. ఈ దాడికి ఉత్తర వియత్నాం ప్రభుత్వం బాధ్యురాలైనట్లు అమెరికా ఆరోపించటం, సైనిక బలగం ఉన్నదనే అహంకారంతో ఉత్తర వియత్నాంపై దాడిచేయటం పాశవికచర్య నగ్నమైనదురాక్రమణ

ఉత్తర వియత్నాం భూభాగంపైకి యుద్ధాన్ని విస్తరించేసే ఉద్దేశం లేదని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ పదేపదే బూటకపు ప్రకటనలు చేస్తున్నాడు. కాని ఆ చరణలో ఉత్తర వియత్నాంపై వైమానిక దాడులకు అనుమతించి, యుద్ధ విస్తరణ కొనసాగిస్తున్నాడు.

దక్షిణవియత్నాంలోని అమెరికన్ కొరుల కుటుంబాలను ఖాళీ చేయమని జాన్సన్ ఉత్తర్వు చేశాడు. ఆధునికమైన మిస్సైల్ అయుధాలతో కూడిన యుద్ధ నౌకను దక్షిణ వియత్నాంకు ఉరికిస్తున్నాడు. ఈ చర్యలన్నిటినీ గమనించినప్పుడు, 1962 లో క్యూబాపై ఎట్టి సాహసిక చర్యకు అమెరికా తలపడ్డదో, తిరిగి ఈనాడు ఉత్తర వియత్నాంపై అట్టి దుస్సాహసతే తలపడుతున్నదని స్పష్టం.

అట్టి దుస్సాహసిక చర్యకు తలపడితే, అమెరికాకు శృంగభంగం తప్పదు.

వియత్నాంపై అమెరికా దురాక్రమణ చర్యకు తలపడితే, సోవియట్ యూనియన్ చూస్తూ ఊరుకోదని ఉత్తర వియత్నాంకు అవసరమైన అన్నిరకాల సహాయాన్ని అందజేస్తుందని, ప్రస్తుతం ఉత్తర వియత్నాం రాజధానిలో ఉన్న సోవియట్ ప్రధాని కాసిగిన్ స్పష్టం చేశారు. పక్క సోవియట్ యూనియనే కాక ఇతర సోషలిస్టు దేశాలన్నీ కూడా, ఉత్తర వియత్నాంకు అండదండ నివ్వటం తథ్యం

తనదేశంపై అమెరికా సాగిస్తున్న దాడులను ఉత్తర వియత్నాం శక్తివంతంగా ప్రతిఘటిస్తూనే, ఈ దురాక్రమణను అంతంచేయటానికి జెనీవా రాజ్యాంతరసభ వెంటనే జరగాలని విజ్ఞప్తి చేసింది. ఉత్తర వియత్నాం ప్రభుత్వ శాంతికాంక్షకు ఇంతకంటే ప్రబల నిదర్శనం మరొకటిలేదు.

జెనీవాసభ నిర్ణయాలను అమెరికా మొదటినుండి ఉల్లంఘిస్తున్నది. రికా.

1954 లో జెనీవాలో జరిగిన 14 రాజ్యాల సభ, దక్షిణ వియత్నాం నుండి విదేశీ సైన్యాలన్నీ వైదొలగాలని సూచించింది. ఒక నిర్ణీతకాలంలో సైనిక ఉపసంహరణ జరిగినమీదట అంతర్జాతీయ పర్యవేక్షణక్రిందదక్షిణ వియత్నాంలో స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలని ఆ మహాసభ సూచించింది ఆ మహాసభకు బ్రిటన్, రష్యాలు సహాధ్యక్షులు. మహాసభ నియమించిన అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘంలో భారతదేశం, కెనడా, పోలెండు దేశాలు సభ్యులు ఈ ఉప సంఘానికి భారతదేశం అధ్యక్షురాలు కూడ

కాని నాటినుండి నేటివరకు, గత పదేండుగా అమెరికా, పైతీర్మానాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది దక్షిణ వియత్నాంలోని తన సేనలను ఉపసంహరించలేదుకదా, రోజురోజుకూ సైనిక బలాలను పెంచుతున్నది ఏ కొద్దిమంది అమెరికన్ సైనికులో దక్షిణవియత్నాం ప్రజానీకం అంతా ఏకకంఠంతో అమెరికా దక్షిణ వియత్నాం నుండి వైదొలగాలని కోరుతున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో వేర్వేరు రూపాల్లో పాల్గొంటున్నారు. ఐనా దక్షిణ వియత్నాం ప్రజాభిప్రాయాన్ని దిక్కరించి అమెరికా అక్కడనే తిష్టవేసింది. దక్షిణ వియత్నాం గద్దెపై కీలుబొమ్మ ప్రభుత్వాలను ప్రతిష్ఠిస్తూ, దించుతూ, ఆదేశం, అమెరికా భూభాగమైనట్లు వ్యవహరిస్తున్నది. దక్షిణ వియత్నాంలో ముప్పాతికవంతు ఈపాటికే విమోచన సేనల ఆధీనంలో ఉంది. బౌద్ధులు, విద్యార్థులు తదితరులు నిరంతరం అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు, చేస్తున్నారు, పోరాడుతున్నారు. ఆత్మార్పణ సైతం చేస్తున్నారు.

తాను కొనసాగిస్తున్న ఈ అమానుషత్వంనుండి ప్రపంచ ప్రజల దృష్టినిమరల్చేందుకై దక్షిణవియత్నాంలోని గెరిల్లాలకు ఉత్తర వియత్నాం ప్రభుత్వం, సైనిక సహాయం చేస్తున్నదంటూ, నిరంతరం అమెరికా ఆరోపణలు చేస్తున్నది.

దక్షిణ వియత్నాం సమస్య శాంతియుతంగా పరిష్కరించేందుకుగాను, 14 రాజ్యాల జెనీవా మహాసభ జరగాలని, రష్యా, చైనా తదితర సోషలిస్టుదేశాలు ఎంతో కాలంగా సూచిస్తున్నాయి. భారతదేశంవంటి తటస్థ దేశాలుకూడా సాధ్యమైనంత త్వరలో జెనీవా తరహా మహాసభ జరగాలని ప్రతిపాదిస్తున్నాయి. కాని అట్టి మహాసభ జరిగితే, తమ దురాక్రమణ చర్యలు ప్రపంచానికి బహిర్గత మౌతాయన్న దుశ్చింతతో అమెరికన్ సామ్రాజ్యవాదులు ఈ ప్రతిపాదనను మొండిగా నిరాకరిస్తున్నారు.

అంతర్జాతీయ వివాదాలను, అంగీకృతమైన ఒప్పందాలను అమలు జరపటం ద్వారా పరిష్కరించుకోవలెనా, లేక అమెరికన్ సామ్రాజ్యవాదుల అంతర్జాతీయ బందిపోటు చర్యలను ఇదేవిధంగా కొనసాగనివ్వటమా అనేది, వియత్నాం ప్రజలను మాత్రమేకాక, మొత్తం ఆగ్నేయా సియా రాజ్యాలన్నిటినీ ఎదుర్కొంటున్న తక్షణసమస్య

ఈ దారి దోపిడి చర్యలను ఇదే విధంగా కొనసాగనివ్వటం మరో ప్రపంచ యుద్ధానికి మార్గం సుకరం చేయటమే అవుతుంది తప్ప మరొకటి కాదు.

వియత్నాంలో మాత్రమేకాదు, లావోస్ అంతరంగిక వ్యవహారాలలోనూ అమెరికా ఇదేవిధంగా జోక్యం చేసుకుంటున్నది.

తటస్థ ప్రభుత్వ ప్రధాని బన్నావన్న ఫౌమాపై ఇటీవలనే మితవాద పక్షానికి చెందిన ఉపప్రధాని ఫౌమి నోసవాన్ ఒకసైనిక కుట్రలేవదీశాడు. ఈ కుట్ర విఫలం కావటంతో, ఫౌమి నోసవాన్, తదితర విద్రోహులు పారిపోయి థాయ్‌లాండ్‌లో తలదాచుకొన్నారు. ఈ కుట్రతో తమకేమీ సంబంధం లేదని వియంతియానేలోని అమెరికా రాయబార కార్యాలయంవారు ఎన్ని కబుర్లు చెప్పినా అమెరికన్లే ఈ సైనిక కుట్రకు ప్రోత్సాహ మిచ్చారని విగ్రహించటం కష్టంకాదు.

ఈ విధంగా, లావోస్‌లోనూ, వియత్నాంలోనూ, జోక్యం కల్పించుకుంటున్న అమెరికన్ సామ్రాజ్యవాదుల దుశ్చర్యలు, ప్రస్తుత సంక్షోభానికంతా మూలకారణం. కమకకాంతినికోరే ప్రతిఒక్కరూఅమెరికన్ సామ్రాజ్యవాదుల దురాక్రమణను నిశితంగా ఖండించ వలసిఉంది.

కాని భారతప్రభుత్వం అట్టిఖచ్చితమైన వైఖరిని అవలంబించటంలేదు జెనీవాతరహాసభ జరగాలని ప్రకటిస్తూనే, భారతప్రభుత్వ విదేశాంగ ప్రతినిధి "దక్షిణ వియత్నాంలోనూ, ఉత్తర వియత్నాంపైన జరుగుతున్న దాడులను" విరమించాలని సూచిస్తున్నారు. విముక్తికై పోరాడుతున్న దక్షిణ వియత్నాం ప్రజల పోరాటాన్ని అమెరికా దురాక్రమణ చర్యలను భారతప్రభుత్వం ఒకే విధంగా పరిగణిస్తున్నదన్నమాట.

ఈ వైఖరి పూర్తిగా పొరపాటు స్వాతంత్ర్యం కొరకు పోరాడుతున్న ప్రజల పోరాటాలకు భారత ప్రభుత్వ అండదండ లుంటా యంటూ చేసే ప్రకటనలకు ఇది విరుద్ధం.

వియత్‌కాంగ్ గెరిల్లాలు అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటం స్వాతంత్ర్య పోరాటం. ఈ పోరాటానికి భారత ప్రజల అండదండలున్నాయి. ఈ పోరాటానికి తోడ్పడటం భారత ప్రభుత్వ విధానంగా ఉండాలి.

ఈ స్వాతంత్ర్య పోరాటానికి, ఉత్తర వియత్నాంపైనికసహాయం చేస్తున్నదనేదిఅమెరికాఆరోపణ మాత్రమే ఆ ఆరోపణేనిజమైనట్లుగాఎంచి, ఉత్తర వియత్నాంపై అమెరికా దాడులను, దక్షిణ వియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వంపై వియత్‌కాంగ్ దళాల పోరాటాన్ని ఒకే విధంగా పరిగణించటం భారత ప్రభుత్వ తటస్థ వైదేశిక విధానానికి, పూర్తి విరుద్ధం

జెనీవా సభ ఏర్పరచిన అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘానికి భారత ప్రభుత్వం అధ్యక్షురాలైనందున ఈ సమస్యపై ఖచ్చితమైన అమెరికన్ సామ్రాజ్యవాద వ్యతిరేక వైఖరిని అవలంబించవలసిన బాధ్యత భారత ప్రభుత్వంపై మరింతగా ఉంది. గతంలో అనేక సందర్భాలలో అట్టిఖచ్చితమైనవైఖరిని భారత ప్రభుత్వం అవలంబించక, దేశగౌరవ ప్రతిష్ఠకు విఘాతం కల్గించింది. ఆగ్నేయాసియా దేశాల ప్రజల గౌరవాన్ని పొగొట్టు కున్నది.

అమెరికన్ సామ్రాజ్యవాదుల వైశాచిక దురాక్రమణ తత్వం నగ్నంగా వ్యక్తమౌతున్న ఈ సందర్భంలో, తిరిగి అట్టి బలహీనతను, తటపటాయింపును భారతప్రభుత్వం ప్రదర్శించరాదు. జెనీవాసభ వెంటనే జరగాలనే కోర్కెను పునరుద్ఘాటించటంతోపాటు అమెరికన్ సామ్రాజ్యవాదుల దురాక్రమణను నిర్ద్వంద్వంగా ఖండించాలని కోరుతున్నాం

ఇట్టిదృఢమైన వైఖరిని అవలంబించటమే ఆగ్నేయాసియా శాంతి స్థాపనకు భారతదేశంచేయగల గొప్ప సహాయం.

ఆంధ్రప్రభుత్వ వ్యవసాయ శాఖకొనుగోళ్లలో దుబారా

('విశాలాంధ్ర విలేకరి')

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖవారు తమ శాఖకు అవసరమైన సామాగ్రివేటినీ ప్రభుత్వం నిర్వహించే స్టోర్సు నుండి ఖరీదు చేయడం లేదు. ఇందువల్ల పని నిర్వహణలో విపరీతమైన జాప్యం, డబ్బుదండుగ జరుగుతున్నా వారేమీ పట్టించుకోవడంలేదు. ఈ కొనుగోలు వ్యవహారం గురించి స్పష్టమైన ప్రభుత్వ నిబంధనలను సైతం వారు పాటించ నిరాకరిస్తూన్నారు.

ప్రభుత్వశాఖల అవసరాలు సామాగ్రి సమకూర్చేటందుకు ప్రత్యేకంగా యేర్పాటైవున్న ప్రభుత్వ స్టోర్స్ అంటేనే వ్యవసాయశాఖ డైరెక్టరేట్ అధికారులకు ఎందుకో తగనిమండ

ట్రాక్టర్ల కొనుగోలు

1962 ఫిబ్రవరిలో వ్యవసాయశాఖకోసం 20 ట్రాక్టర్లనూ, ట్రేలర్లనూ కొనేటందుకు కేంద్రప్రభుత్వం మంజూరీ ఇచ్చింది. వ్యవసాయశాఖ డైరెక్టరేట్ యింజనీర్లు అవసరమైన వివరాలన్నీ పొందుపరచి యిందెంటు పై అధికారులకు సమర్పించారు. ఆ పైన కేంద్ర స్టోర్స్‌ద్వారా పెండర్లు ఆహ్వానించడం మామూలుగా, న్యాయంగా జరగాల్సివస్తువ్యవహార సరళి

అయితే, యీ పద్ధతి డైరెక్టరేట్ వారికి మనస్కరించలేదు. అందుకని ఆ కాగితాలన్నింటినీ ఏలూరుశాఖ స్టాకేజీ విభాగం అధికారులు అయిన అభిప్రాయం తెలపమంటూ పంపేశారు. ఆయన ముందేమో అసలు ట్రాక్టరూ ట్రేలర్లూ అవసరమే లేనేలేదన్నారట! ఆ తదుపరి మళ్ళీ ఏం బుద్ధిపుట్టిందో ఏమి ఎరమార్గం స్ఫురించిందో గాని ఫెర్గుసన్ ట్రాక్టర్లయితే చాలా మంచివని చెప్పారు. డైరెక్టరేట్ అధికారులు ఆయన సిఫార్సునే భాయంచేసి ప్రభుత్వంఅనుమతిపొందాక సోర్సు డిపార్టుమెంటుకు ఆ విషయం తెలియజేశారు. స్టోర్సు డిపార్టుమెంటు తమకు ఒక ప్రత్యేకరకమైన యంత్రాలను తెప్పించే బందుకు మాత్రమే కేంద్ర అనేశంవుందనీ, కాగా యీ ఫెర్గుసన్ ట్రాక్టర్లు తెప్పించడం తమ బాధ్యతకాదని చెప్పారు.

సరే, ఇక తామే వాటిని తెప్పించుకొనే బందుకు అనుమతిందమని డైరెక్టరేట్ వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగారు ఇంకా అందుకు అనుమతి దొరక్కుండానే, ఫెర్గుసన్ ట్రాక్టర్ కంపెనీ ఏజంట్లతో మాటా మంతీ ప్రారంభించి మరుసా ఏలూరు అధికారును అడేశారు. ఆ తదుపరి ప్రభుత్వ అమోదముద్ర పొందారు. ఆ పైవారైనా యిదంతా ఎందుకూ-ఏమిటని అడిగిన పాపాన పోలేదు వెంటనే 20 ట్రాక్టర్లు ఖరీదు చేయండంటూ అనుమతిందారు.

ఇంతలోనే ఏలూరు అధికారుగారి సమాధానం వచ్చింది. ఆ కంపెనీ ఏజంట్లు వెంటనే అన్ని ట్రాక్టర్లు సరఫరా చేయవలసిన్నారనీ, ముందు ఆర్డరిస్తే, ఆఆర్డరుశీఘ్రసర్వప్రాధాన్యత యిస్తామనిచెప్పారంటూఆయనరాశాడు ఈవర్తమానంచేరడంతోనేవైరి రిక్తరేటువారు మళ్ళీ ప్రభుత్వానికి రాశారు. సరే, వాటి అవసరం ఇప్పుడు అంతగాలేదు. గనుక అనుబ్బును సర్దుబాటు చేసి తిలాపాపంతప్పు వరంగా అట్టే పెట్టండని సిఫార్సు చేశాం.

వారే అంతకుముందు యీట్రాక్టర్లు అత్యవసరమని ప్రభుత్వాన్ని తొందరచేశారు ఇప్పుడేమో ఇంత తొందర లేదన్నారు అయినా ప్రభుత్వానికి అ పటి సీమీ లేక పోయింది. వారు చెప్పినదానికే తలూపారు. ఈ యంత్రాలు లేకపోతే ప్యాకేజీ ఎకరం అ బాతీన్ రేటు అవుతుందని తమ క్రిందివారు అంతకుముందు చెప్పినమాట గుర్తుండి వుండదు వారికి.

ఆ తదుపరి వారికే యేమిబుద్ధి పుట్టిందో యేమో వేరే ట్రాండుట్రాక్టర్లేవైనా పుంపే చూడమన్నారు. ప్రాథేస్తు ఆఫీ రూపు తిరిగి తమ అన్వేషణప్రారంభించారు కొద్దిరోజులకు తన నివేదికను పంపుకూ ఆఫెర్గుసన్ ట్రాక్టర్లే మంచివని భావం చేశారు. ఆయన వివిధ రకాల యంత్రాలను పరీక్షకు పెట్టి మాకానం స్థూలంగా మాత్రమే తన నివేదికలో చెప్పారు. అంతకుమించి వివరాలేమీ చెప్పలేదు.

అయినా అదేమీ పైవారికి పట్టలేదు. ఎట్టకేలకు కొన్ని మాసాలు గడిచాక ఆ ట్రాక్టర్లనే కొన్నారు

20 ట్రాక్టర్లకు నాలుగైదు లక్షలు పెట్టారు. అదే మరో రకమైతే, యింతకంటే బాగా పనిచేసేవనీ, లక్షో రెండు లక్షలో లాభపాటిగా కూడా గిట్టుబాటయేవనీ జనవాక్యం

ఆ ట్రాక్టర్లమీద వాదంలేదు. వాటిని ఒక మూలనేసి వుంచారు.

అసలు వాటి అవసరమే లేకపోయిందేమో తెలియదు.

ఏదేమైతేనేం ఫెర్గుసన్ కంపెనీ వారికి లక్ష్మీ ప్రసన్నం మాత్రం బరిగి పోయింది.

యాతావాతా ఆ ప్రాజెక్టు ఆఫీసు గారికి ప్రమోషనూ లభించింది.

బావుల డ్రిల్లింగ్ యంత్రాలు

బావుల తవ్వకం యంత్రాల (డ్రిల్లింగ్) కొనుగోలుకూడా మరింత రసవత్తరంగా నడిచింది. రాష్ట్రవ్యవసాయశాఖ వారు 20 డ్రిల్లింగ్ యంత్రాలు కావాలని కేంద్రాన్ని అడిగారు. ఏ దేశ మూరకం గురించి అదిగూడా చూచే కేంద్రప్రభుత్వం వాటిని మన రూపాయి కరెన్సీని తీసుకొనే దేశాలనుండే కొనాలని ఖండితంగా చెప్పింది. ఆ ఆదేశం మేరకే వివిధదేశాల వాణిజ్య కార్యాలయాల నుండి కొటేషన్లు తెప్పించారు వ్యవసాయశాఖ ఇంజనీర్లు మొత్తంగా యంత్రాలన్నింటినీ ఒకేసారి తెప్పించేబదులు ఒక్కొక్కరిగ్గు తెప్పించి చూస్తామని సలహా యిచ్చారు వ్యవసాయశాఖ డైరెక్టరేటు వారి కిది నచ్చలేదు,ఒకఇంజనీరును మధ్య పడేశారు. అక్కడవాడుతున్న రష్యన్ యంత్రాలపనితనం చూచిరమ్మన్నారు రష్యన్ తయారీయంత్రాలు రోదరీకరమైనవనీ, అని రాయలసీమ, తెలంగాణా పాంతాలవంటి గట్టి నేలకు పనికొచ్చేవనీ కావనీ ఆయన తన అభిప్రాయం తెలియజేశారు, ఇదిలా వుండగా కేంద్రప్రభుత్వం మద్రాసు ప్రభుత్వం కొని, వినియోగిస్తున్న డ్రిల్లింగ్ యంత్రాలను చూచిరమ్మని మరో యింజనీరును నియోగించింది. రష్యన్ రిగ్గుల పనితనాన్ని ఏజన్సీవారు తమ యంత్రాల పని తీరును పరిశీలించేటందుకు ప్రతినిధిని పంపమని వ్యవసాయ అధికారులకు రాశారు. వారిని చూచి వచ్చిన ఆఫీసరు ఒకాయన అని మెత్తనినేలల్లో మాత్రమే పనిచేస్తున్నవని ప్రభుత్వానికి నివేదిక యిచ్చారు.

ఈ లోగా వ్యవసాయశాఖ యింజనీర్లు హంగేరి, పోలెండు తదితర దేశాల వాణిజ్య కార్యాలయాలనుండి కొటేషన్లు తెప్పించమని తమస్తె వారికిసిఫార్సు చేశారు. భారతప్రభుత్వ పబ్లిక్ శాఖ డైరెక్టర్ జనరల్ కార్యాలయం ద్వారాగానీ, కేంద్ర కొనుగోలు శాఖ ద్వారాగానీ కొటేషన్లు తెప్పించడం మంచిదనీ సూచించారు. వ్యవసాయశాఖ డైరెక్టరేటు ప్రభుత్వపు మద్యప్రదేశ్, మద్రాసువెళ్ళి చూచి వచ్చిన యింజనీర్ల నలహాసుగూడా పాటించలేదు. అదరాబాదరాగా రష్యన్ రిగ్గు కొనివేయాలని నిర్ణయించారు వ్యవసాయ మంత్రిత్వశాఖకు సిఫార్సు చేశారు. సరాసరి మూడుయంత్రాలను కొనివేశారు.మిగతావాటికి, వీటికి పెట్టిన దరలో ఒకటి రెండు లక్షల రూపాయల వ్యత్యాసమున్నట్లు కన్పిస్తుంది.

కూపర్ యింజన్లు

కోటిరూపాయలకుపైగా పెట్టి కొన్న కూపర్ ఆయిల్ యింజన్ల విషయంలో యేదో పెద్ద తతంగం జరిగినట్లే కన్పిస్తున్నది. ఇవి వ్యవసాయానికోసం వుద్దేశింపబడిన బావులనుండినీరుతోడేఆయిల్‌యింజన్లు రూబ్బు ప్రకారమైతే వ్యవసాయదారులు తమ కిష్టమైన యి జన్లనే కొనుక్కోవచ్చు. అయితే కూపర్ ఏజంట్లు వాణిజాదారేరం పెట్టి మంచి లాభపాటి కిటినన్ చేజిక్కించుకున్నారు ఈ రంగాన్ని యావత్తు ఒకే కంపెనీకి కట్టబెట్టడం భావ్యం కాదని కేంద్ర కొనుగోలుశాఖ చెప్పిందిగూడ, అయినా వ్యవసాయశాఖవారు దాయిదా ఎద్దరికి ఒప్పుకొని మొత్తంగా కూపర్ యింజన్లనే తీసుకున్నారు.

స్పేయర్‌లలో దగా

వ్యవసాయశాఖ వారు స్ప్రేయర్ల కోసం కేంద్ర కొనుగోలు శాఖ వద్దకు వెళ్ళారు వారు రెండు కంపెనీల పేర్లు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆ రెండింటినీ కాదని మరో కంపెనీ వద్ద వాటిని కొన్నారు. దీని మేమంటే. కొటేషన్లలో తమను దగా చేసినందుకు కేంద్ర కొనుగోలుశాఖ ఆ కంపెనీని అనర్హం చేసింది. ఆ కంపెనీ ఏజంటొకరు ఒక మంత్రిగారికి కావలసినవారట!

ఈ వుదంతాలన్నీ చూస్తుంటే వ్యవసాయశాఖ డైరెక్టరేటు యెలా వ్యవహరిస్తున్నదో రోసవస్తుంది. కేంద్ర కొనుగోలుశాఖ వట్ట నాని, రూబ్బు విషయంలోగాని వీరికి పట్టింపు లేదు తిన్నలేదు వివిధ శాఖలమధ్య రాష్ట్రానికి, కేంద్రానికి మధ్యగూడా సమన్వయం లేదు. ఈ పరిస్థితివల్ల లక్షలడబ్బు దుర్వ్యయం అవుతూంది వమ్మెత్తిపుచ్చార్ల జేబులు బాగా అవుతున్నవి.

దేశదిమ్మరి శాఖల అభివృద్ధి విషయంలో మైనూరు ప్రభుత్వం కృషిని కేంద్ర ఉపమంత్రి శ్రీమతి మరకతమ్ దంద్రశేఖరన్ అభినందించింది.

కొలంబో ఎన్నికలకు నాయకుల ప్రచారం

కొలంబో, ఫిబ్రవరి 8

ఎన్నికలు అరు వారాలుండటంతో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నది. రాజకీయ పరిశీలకులు యీ ఎన్నికల విజయాలను అంచనావేయడానికి సాహసించడంలేదు. 20 సంవత్సరాల లోపువారు వోటర్లుగా 7 లక్షల మంది వున్నారు మొత్తం ఓటర్లసంఖ్య 40 లక్షలు. యువకులయిన యీ ఏడు లక్షల యువక ఓటర్లు ఎన్నికలో ప్రముఖ పాత్ర వహించనున్నారు.

ప్రధానమంత్రి శ్రీమతి బండారనాయకే స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో యువకులను గురించి ప్రత్యేకంగా మాట్లాడుతూ, జాతి లక్ష్యాలను, ఆశయాలను రూపొందబోతున్న సమయంలో యువకులు ఎన్నికలలో పాలొనడం అదృష్టమేనని, ఆ లక్ష్యసాధనలో యువకులు పాలొని సహకరించవలసిన బాధ్యత వుందనీ, జాతిని సజీవంగా నిలబెట్టడానికి 18 సంవత్సరాలు దాటిన ప్రతివానికి ఓటింగ్ హక్కు యివ్వబడిందనీ, ఆ హక్కులను దేశాభివృద్ధికి తోడ్పడేటట్లు చేస్తారని తాను అనుకొంటున్నానని ప్రసంగించింది.

ప్రతిపక్ష పార్టీయైన యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ నాయకుడు జయవర్ధన్ యీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య మాన్పలేకపోయిందనీ అరు లక్షల మంది నిరుద్యోగు లున్నారనీ అన్నాడు. తమపార్టీ ప్రభుత్వానికొస్తే యీ సమస్యనన్నింటినీ పరిష్కరించగలదని ఆయన అన్నాడు.

గత శనివారం ప్రధానమంత్రి శ్రీమతి బండారునాయకే ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ, యునైటెడ్ నేషనల్ పార్టీ యువకులను తప్పుదారి పట్టిస్తున్నదనీ, గతంలో 18 సం॥ యువకులకు ఓటింగ్ హక్కు యివ్వాలన్నవారు వారు వ్యతిరేకించారనీ ఆమె తెలియజేసింది.

విశాఖపట్టణంలోనే ఐదవ ఉక్కుఫ్యాక్టరీ నెలకొల్పేటట్లు పెద్దఎత్తున ఆందోళనచేయాలి

శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8

ఆర్థికాభివృద్ధిలో ప్రాంతీయ అసమానతలే భాషా తదితర వివాదాలకు హేతుభూత మవుతున్నాయనీ ఇటువంటి అసమానతలను యథాతథంగా అట్టేపెట్టడానికి కేంద్రంపై కొందరు వత్తిడి తెస్తూండటం చాలా దురదృష్టకరమని ఆంధ్రశాసనసభా ప్రతిపక్షనాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడిక్కడ పత్రికాగోష్ఠిలో తెలియజేశారు.

అయిదవ ఉక్కుఫ్యాక్టరీని విశాఖపట్నంలో నెలకొల్పడానికి నిర్ణయించకుండా కావాలని అడ్డుపడుతున్నారనీ. యీ దురన్యాయం సాగకుండా ఆంధ్రప్రజలు ఒక్కుమ్మడిగా ఇందుకు ఆందోళన చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

(గోష్ఠిలో కొన్ని వివరాలను విన్నఇద్దాం. మిగిలిన విషయాలను నేడు యిస్తున్నాం)

శ్రీ పిల్లలమర్రి తమ ప్రసంగంలో యిలా అన్నారు:

ఆంధ్ర సమస్యకు మూలకారణం ఆర్థికాభివృద్ధిలో ప్రాంతీయ అసమానతలే, కాని దురదృష్ట వశాత్తు కేంద్ర ప్రభుత్వం అవలంబించుతున్న విధానాలు ఈ ప్రాంతీయ అసమానత్వాలను ఎంతమాత్రం తొలగించడంలేదు. ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ చాలా నష్టపోయింది. ఫలితంగా మన రాష్ట్రంలో వ్యక్తిగతం ఆదాయం జాతీయ సగటు ఆదాయం కంటే చాలా తక్కువగా ఉంది. అందుచే ప్రభుత్వరంగంలో భారీపరిశ్రమలను ఎక్కువగా నెలకొల్పాలి.

అయిదవ ఉక్కుఫ్యాక్టరీని విశాఖపట్నంలో నెలకొల్పడానికి అన్నివిధాల సౌకర్యాలు తగి ఉంది. కాని దురదృష్టవశాత్తు ఈ ఫ్యాక్టరీ ఆంధ్రకు రాకుండా చేయడానికి అనేకరకాలైన పద్ధతులను తీసుకువస్తున్నారు. ఆంధ్రకు న్యాయంగా రావలసినదానిని రాకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఆంధ్రప్రజలు త్వరపడి తమ అభిప్రాయాలను ఒక్కుమ్మడిగా ప్రభుత్వానికి వెల్లడించి అయిదవ ఉక్కుఫ్యాక్టరీని విశాఖపట్నంలో నెలకొల్పేటట్లు చేసుకోవాలి.

ఒక ప్రశ్నకు శ్రీ పిల్లలమర్రి సమాధానం చెబుతూ, జనవరి 26 వ తేదీనుండి హిందీకి అధికార భాషగా ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయడానికి ముందు రాష్ట్ర శాసనసభలను సంప్రతించి యుండవలసిందన్నారు. ఎన్నడో ఒకప్పుడు హిందీ జాతీయ భాషకావలసివున్నది. అయితే దానిని క్రమ పరిణామంలో నెమ్మదిగా ప్రవేశపెట్టి ఉంటే ఎటువంటి గందరగోళాలు లేకుండా ప్రశాంతంగా జరిగి ఉండేవన్నారు.

కేంద్ర పరిశ్రమల భారీ ఇంజనీరింగ్ శాఖల విలీనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

కేంద్ర పరిశ్రమల, సప్లయి మంత్రిత్వశాఖలోని పరిశ్రమల, భారీఇంజనీరింగ్ శాఖలరెండింటినీ ఒకే శాఖగా విలీనం చేసినట్లు తెలుస్తున్నది. ఇకముందు ఈ శాఖను పరిశ్రమలశాఖగా వ్యవహరిస్తారు. ఈశాఖ గతంలోని ఉక్కు శాఖలుమరియు కాస్యక్రమాన్ని చూస్తుంది.

ప్రస్తుతం భారీ ఇంజనీరింగ్ మంత్రిగా వున్న శ్రీ టి. యస్. సింగ్ ఇకముందు పరిశ్రమల సప్లయి మంత్రిత్వశాఖలో పరిశ్రమల మంత్రిగా వ్యవహరిస్తారు. ఈశాఖకు శ్రీ యస్ రంగనాథన్ కార్యదర్శిగా వుంటారు.

ప్రాంతీయ తత్వాల నిర్మూలన

యుగోస్లావియాలో కమ్యూనిస్టుల కృషి

బెల్‌గ్రేడ్, ఫిబ్రవరి 8

తమ పార్టీలోనూ, దేశంలోనూ ప్రాంతీయ తత్వాలను నిర్మూలించేందుకు యుగోస్లావియా కమ్యూనిస్టులీగ్ ఐటీవల ఒక పెద్ద పుద్యమాన్ని ప్రారంభించింది.

ఈ చిన్నదేశంలో పలు జాతులు, పలు భాషలు మాట్లాడే ప్రజలు నివసిస్తున్నారు.

భారత పరిశ్రమాభివృద్ధికి జెకోస్లావేకియా సహాయం

జెక్ భారీపరిశ్రమల మంత్రి వివరణ

తిరువిరవల్లి, ఫిబ్రవరి 9

జెకోస్లావేకియా భారీపరిశ్రమలమంత్రి జె పెస్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, 1959 ఒప్పందంక్రింద భారతదేశంలో జెకోస్లావేకియా సహాయంతో నాల్గు పరిశ్రమలు నెలకొల్పడం జరుగుతూందనీ, గత సంవత్సరం చేసుకొన్న రెండవ ఒప్పందం క్రింద ఎనిమిది కొత్త పరిశ్రమలను నెలకొల్పడం జరుగుతూందనీ తెలియజేశారు.

తిరుచి, హైదరాబాద్, రాంచీలలో ప్రస్తుతం ఉన్న పరిశ్రమలను విస్తరింపజేయడం మొదటి పని అన్నారు.

భారతదేశం ఆర్థికంగా పురోభివృద్ధిచెందడానికి ఎన్నో అవకాశాలున్నట్లు పూహించగల్గుతున్నవనీ, ఉభయదేశాలమధ్య మరింత సహకారం, సౌహార్దం పెంపొందాలని జెక్ దేశీయులు కాంక్షిస్తున్నారనీ పెస్ అన్నారు.

నిన్న జెక్ మంత్రి, ఆయన పరివారమూ తిరువెరంబూర్‌లో జెక్ సహాయంతో నిర్మించుతున్న భారీ విద్యుత్ బాయిలర్ ఫ్యాక్టరీని సందర్శించారు.

డాక్టర్

కైరాన్ హత్యకు కారకులు పన్నెండుమంది కుట్రదారులు

పోలీసు ఉన్నతాధికారి కథనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కైరాన్ హత్యతో పన్నెండు మందికి సంబంధం వున్నదని పోలీసు ఉన్నతాధికారి ఒకరు నే డిక్కడ వెల్లడించారు.

ముందుగానే నిద్దం చేసుకొన్న పెద్ద ప్లాను ప్రకారం ఈ హత్య జరిగిందని. ఈ సందర్భంలో హంతకులు కనీసం మూడు వాహనాలను ఉపయోగించి వుంటారని ఆ అధికారి వివరించారు.

హంతకుల అడుగుజాడలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ప్రతాప్‌సింగ్ కైరాన్‌ను హత్య చేసిన హంతకుల అడుగుజాడలను ఇక్కడకు 6½ మైళ్ళ దూరంలో కనిపెట్టారని పోలీసుల ద్వారా తెలుస్తున్నది. ఈ పోలీసులు హత్య జరిగిన స్థలంనుంచి 10 మైళ్ళ దూరంలోవున్న వారివారు గ్రామానికి వెళ్ళారు. దీనికిమించి వివరాలు యేమీ తెలియలేదు.

కైరాన్ హంతకుల రూపురేఖలు

పోలీసులు సంపాదించారట

పోనేపట్, ఫిబ్రవరి 8

పంజాబు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్‌ను, మరొక ముగ్గురిని కాల్చి తంచిన హంతకుల రూపురేఖలు ఎలా వుంటాయో తాము సంపాదించ గలిగామని అంబాలా రేంజి పోలీసు డిప్యూటీ ఇనస్పెక్టరు జనరల్ శ్రీ ఎస్. ఎస్. మాథుర్ నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

హంతకుల రూపురేఖలకు సంబంధించిన వివరాలను ఢిల్లీ - యు. పి. - రాజస్థాన్ - పంజాబు సరిహద్దులలో గాలిస్తున్న పోలీసు అధికారులకు సంపాదించామని ఆయన వివరించారు.

ఈ హత్య రాజకీయ ఉద్దేశాలతో జరిగి వుండ వచ్చు వ్యక్తిగత కక్షకొద్దీ జరిగినదా అన్న ప్రశ్నకు శ్రీ మాథుర్ సమాధానం చెప్పనిరాకరించారు. "ఈ దశలో దానిని గురించి తర్కించలేము"అని మాత్రం ఆయన సమాధాన మిచ్చారు.

రక్షణ మంత్రి చే శిక్షణ శిబిర సందర్శన

బరేల్లి, ఫిబ్రవరి 7

పర్వత ప్రాంతాల్లో యుద్ధ శిక్షణ యిస్తున్న స్థానిక సైనిక శిబిరాన్ని రక్షణ మంత్రి శ్రీ చవన్ నిన్న యిక్కడ సందర్శించారు.

కేరళ ఎన్నికల్లో పి యస్. పి. పోటీ చేయడంలేదట

జలంధర్, ఫిబ్రవరి 7

ఎస్. ఎస్ పి. పి. ఎస్. పి ల మధ్య ఆకస్మికంగా చీలిక రావడంవలన కేరళ ఎన్నికల గురించి ఆలోచించడానికి వీలులేక పోయిందనీ, అందుచేత కేరళ ఎన్నికలలో తాము పోటీ చేయటంలేదనీ ప్రజాసోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమదాసన్ నేడిక్కడ పత్రికావిలేకరులతో తెలియజేశారు.

మహాత్మాగాంధీ జీవిత-పై చలన చిత్రం

పూనా, జనవరి 7

మహాత్మాగాంధీ జీవితంపై తీయనంకల్పించిన తొలి చలన చిత్రం' గత మాసంలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఉత్సవాలలో ప్రథమ దృశ్యాలు చిత్రీకరించారు.

50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే ఈ వర్ణచిత్రం గాంధీకి 98 వ జయంతి సందర్భంలో ఈ సంవత్సరం అక్టోబరు 2 వ తేదీనుండి రెగ్యులర్‌గా మూవింగ్ ప్రారంభమౌతోంది.

ప్రజలు ఖాతరుచేయని సంతాప దినం

మద్రాసు, ఫిబ్రవరి 7

ఫిబ్రవరి 7 వ తేదీని సంతాప దినంగా జరపవలసినదిగా ఇటీవల త్రిచూర్‌లో జరిగిన హిందీ వ్యతిరేక మహాసభ కన్వీనరు ఇచ్చిన పిలుపునని చేయలేదని మద్రాసు పోలీసు కమిషనర్ నేడిక్కడ చెప్పారు.

'మారేలోకం' కృతి సమర్పణ

విజయవాడ, ఫిబ్రవరి 8

శ్రీ కప్పగంతుల మురళీకృష్ణగారు, తాము రచించిన 'మారేలోకం' పుస్తకాన్ని, శ్రీ వేమూరి శ్రీనివాసశాస్త్రి గారికి కృతి విద్నారు

ఈ సందర్భంగా మొన్నరాత్రి శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన కృతి సమర్పణ సభకు కవి పామ్రూట్ శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. శ్రీ యుతులు అమందర్ల గోపాలరావు, దాసు జంధ్యాల దక్షిణామూర్తిగార్లు మాట్లాడారు.

కృతికర్తకు, కృతి భర్త నూతన వస్త్రాలు బహుమతులిచ్చారు.

అనంతరం కుమారి రత్న, పాప, నృత్య ప్రదర్శన జరిగింది సీత, అనసూయలు కొన్ని పాటలను పాడారు. (వి వి.)

కైరాన్ అంత్యక్రియలు

ఇరవై వేల మంది సమక్షంలో

అమృతసర్, ఫిబ్రవరి 8

ఇక్కడకు 25 మైళ్ళ దూరంలోని కైరాన్ గ్రామంలో మాజీముఖ్యమంత్రి శ్రీప్రతాప్‌సింగ్ కైరాన్ భౌతిక కాయానికి విధాన గ్రస్తులైన 20 వేలమంది ప్రజల సమక్షంలో నేడు అంత్యక్రియలు జరిగాయి.

కైరాన్ జమాదులిద్దరు తమ తండ్రి చితికి నిప్పు అంటించారు.

కైరాన్‌ను కాల్చి చంపిన హంతకులను యింతవరకు పోలీసులు పట్టుకోలేకపోయారని ఢిల్లీనుంచి వస్తున్న వార్తలు తెలియుతున్నాయి

ఇద్దరు కమ్యూనిస్టుల నామినేషన్లు త్రోసివేత

తిరువనంతపురం, ఫిబ్రవరి 8

కేరళ ఎన్నికలలో నామినేషన్లు దాఖలు చేసిన 853 ముగ్గురిలో ముగ్గురి నామినేషన్లను నేడు స్క్రూటినీలో త్రోసివేశారు. మిగతా 850 మంది నామినేషన్లు సక్రమమైనవిగా ప్రకటించారు.

నామినేషన్లు త్రోసివేయబడిన వారిలోఇద్దరు కమ్యూనిస్టు అభ్యర్థులు. మూడవ వారు ఇండిపెండెంట్ అభ్యర్థి.

మంజేరి రిజర్వుడు నియోజకవర్గంలో నామినేషన్ దాఖలు చేసిన కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యు. టి. కృష్ణన్ షెడ్యూల్డ్ తరగతులకు చెందినవాడు కారనిచెప్పి, ఆయన నామినేషన్‌ను త్రోసివేయడంతో ఆ నియోజక వర్గంలో ఇక కాంగ్రెసు అభ్యర్థికి, విగ్ బలపర్చుతున్న ఇండిపెండెంటు అభ్యర్థికి ముఖాముఖి పోటీ సాగుతుంది.

పాల్ఘాట్ జిల్లాలోని త్రిథాల నియోజక వర్గంలో నామినేషనుదాఖలుచేసిన కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎ. సి. అచ్యుతన్‌కు తక్కువ వయస్సుఅనేకారణంతో ఆయన నామినేషన్‌ను తిరస్కరించారు.

నామినేషన్ల ఉపసంహరణకు గడువు 11వ తేదీగా నిర్ణయించారు.

దేశసంపద పెరిగినా ప్రజలనోట్లో శని

ఎన్నికల ప్రచారంకోసం కామరాజ్ ఒప్పుకోలు

కున్నుమకులం, ఫిబ్రవరి 8

మూడు పంచవర్ష ప్రణాళికల కాలంలో గణనీయంగా జాతీయాదాయం పెరిగినప్పటికీ, అభివృద్ధి పథకాల ఫలితాలు మాత్రం సామాన్య మానవుని చేతికందలేదని నేడిక్కడ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ అన్నారు.

జాతీయాదాయం కొద్ది మంది వ్యక్తుల హస్తగతమౌతున్నదని, వాస్తవమైన అభ్యున్నతికి ఇది అవరోధంగా తయారౌతుందని ఆయన అన్నారు. ఈ విధంగానే పరిస్థితులు కొనసాగిన పక్షంలో పేదలు నిరుపేదలుగా, లక్షాధికారులు కోటీశ్వరులుగా మారుతారని ఆయనచెప్పారు. అభివృద్ధి పథకాలను అమలు జరపటంవల్ల వచ్చేలాభాలు సమానంగా పంపిణీ చేయబడని పక్షంలో ఎన్ని పంచవర్ష ప్రణాళికలు అమలుజరప బడినప్పటికి ప్రజల పరిస్థితి మెరుగుపడదని శ్రీ కామరాజ్ నేడు బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

జాతీయ ఆదాయం పెరగటానికి, ఆ ఆదాయము అన్నివర్గాల ప్రజలకు అందించేలా చూడడానికి ప్రభుత్వం దాదాపు పథకాలని ఆయన చెప్పాడు.

సమాజంలో ఉన్నత స్థితిగతులు కలిగినవారు కాంగ్రెసుకువ్యతిరేకంగా స్వతంత్ర పార్టీ, ముస్లిం లీగ్‌ల చుట్టూ కేంద్రీకృతమౌతున్నారని ఆయన చెప్పారు

కక్షజీవులపార్టీ అని చెప్పుకునే పోటీ కమ్యూనిస్టుపార్టీ, ముస్లింలీగ్‌తో ఏ విధంగా చేతులు కలుపుతున్నదో తాను అర్థం చేసుకోలేకుండా వున్నానని, కాంగ్రెసును ఓడించి తర్వాత వారేమిచేస్తారో తెల్పవలసిందిగా శ్రీ కామరాజ్ కోరారు.

ముస్లింలీగు, తిరుగుబాటు కాంగ్రెసు వాదులతో కలసి ప్రభుత్వాన్ని పోటీ పార్టీ వారు ఏర్పాటు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. అలా ఏర్పడిన ప్రభుత్వం సామాన్య మానవుని ప్రయోజనాలను పరిరక్షించగలదా అనే సందేహాన్ని ఆయన వెలిబుచ్చారు.

రాజమండ్రిలో ప్రమాద వశాత్తు బాలుని మృతి

రాజమండ్రి ఫిబ్రవరి 8

"జవహర్ జ్యోతి" పూరేగింపు సందర్భంగా కాల్చిన బాణ సంచా మూలంగా ప్రమాదం జరిగి సత్యనారాయణ అను 8 సంవత్సరాల బాలుడు ఇక్కడ దవిపోయాడు

సత్యనారాయణకు కాళ్ళు, చేతులు, కనుపు కాలినందున స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చబడి 4వ తేదీ వేకువజామునమరణించాడు

బాలుని తండ్రిపేరు తాతాబ్బాయి. ఇతడొక లారీ డ్రైవరు.

చైనా అతిక్రమణలు

సిక్కిమ్‌మహారాజాఆందోళన

గ్యాంగ్‌టక్, ఫిబ్రవరి 8

చైనా టిబెటికి మాటికీ సిక్కింపై కాలు దువ్వుతున్నదని,సిక్కిం భూభాగాన్ని తరచుగా అతిక్రమిస్తున్నదని సిక్కిం మహారాజా నేడు ఆరోపించారు.

చైనా ప్రవర్తన తనకు ఆందోళన కల్గిస్తున్నదని కూడా ఆయన పేర్కొన్నారు.

భారత ప్రభుత్వం గైకొన్న రక్షణ చర్యలు తనకు సంతృప్తికరంగా వున్నవని కూడా ఆయన వివరించారు.

ఆసియా అభివృద్ధి బ్యాంకి స్థాపనకు ఆలోచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

500 కోట్ల రూపాయల మూలధనంతో "ఆసియా అభివృద్ధి బ్యాంకు"ను స్థాపించే విషయం పరిశీలించడానికి ఈ సంవత్సరం నవంబరు, డిసెంబరు నెలల్లో ఆసియా రాజ్యాల మంత్రుల మహాసభ జరుపవలోతున్నారు.

ఈ విషయాన్ని బ్యాంకు ప్రత్యేక నిధి విభాగ డైరెక్టరు జాన్‌మెక్‌డియర్‌మిస్ నేడు ప్రసంద వాణిజ్యమంత్రుల మహాసభలో ప్రసంగిస్తూ వెల్లడించారు

విద్యార్థుల దౌర్జన్యం ఫలితంగా ముగ్గురికి గాయాలు

కిథెనోర్, ఫిబ్రవరి 7

ఈరాన్య రైల్వే మార్గంలోవున్న పోర్‌టబ్ గంజిమంది వస్తున్న, ఒక రైల్వేగార్డ్ ఫైర్‌మన్‌ను, డ్రైవర్‌ను, గార్డును కొంతమంది విద్యార్థులు అరియిన్ స్టేషన్ వద్ద కొట్టి గాయపరచారు.

డ్రైవర్ వారిని గూర్చులో ఎక్కించుకొనలేదని గార్డితోసహా ముగురినీ గాయపరచారు. దారికి ప్రవేశ టికెట్లు చేసినట్లు పోలీసులు తెలియచేసారు.

యు.పి. అసెంబ్లీనుండి ప్రతిపక్షాల వాకౌట్

పశ్చిమ బెంగాల్ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరం

లక్నో, ఫిబ్రవరి 8

నేడు ఉత్తర ప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశం ప్రారంభమైన సందర్భంలో, రాష్ట్ర ప్రభుత్వం ధరలను అదుపులో పెట్టలేక పోయినందుకు, ఆహార విధాన వైఫల్యానికి నిరసనగా గవర్నర్ ప్రసంగాన్ని బహిష్కరించి సంయుక్త సోషలిస్టుపార్టీ కమ్యూనిస్టు, రిపబ్లికన్ పార్టీల సభ్యులు, కొంతమంది ఇండిపెండెంట్ సభ్యులు మొత్తం దాదాపు 100 మంది సభనుండి వాకౌట్ చేశారు.

పశ్చిమ బెంగాల్ శాసనసభలో కూడా ప్రతిపక్ష సభ్యులు చేసిన అడు పనాళ్ళ మధ్య రాష్ట్ర గవర్నర్ మిస్ పద్మజా నాయుడు ప్రసంగం చేయలేక పోయారు.

ఉత్తర ప్రదేశ్ శాసనసభ సంయుక్త సమావేశంలో ప్రసంగించేందుకురాష్ట్రగవర్నర్ శ్రీ విశ్వనాథ దాస్ చేవగానే, సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీరామ్ సుందర్ లేచి, గవర్నర్ హిందీలో ప్రసంగించాలని చేసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ, ఆహార ధరల విధానాల్లో ప్రభుత్వం పైవల్యం చెందినందుకు విమర్శించారు

శ్రీపాండే ఈవిధంగా అన్నాడు "హిందీలో ప్రసంగించ నిశ్చయించు కున్నందుకు మా పార్టీ అయనను అభినందిస్తున్నది అయితే అదే సమయంలో అన్ని రంగాల్లోనూ ముఖ్యంగా ఆహార విధానం, ధరలు, విద్య విషయాలలో వైఫల్యం చెందిన రాష్ట్రమంత్రి పదవిని రద్దు పరచవలసిందిగా విధారిస్తున్నాం. ఆ కారణంగా గవర్నర్ ప్రసంగాన్ని మేము బహిష్కరిస్తున్నాం అని శ్రీ పాండే అన్నారు.

గవర్నర్ శ్రీ విశ్వనాథ్‌దాస్ కొద్దిసేపు అలానే నిలబడి, తర్వాత శ్రీ పాండేను కూర్చోవలసిందిగా అడిగారు. తర్వాత ఎస్. ఎస్. పి సభ్యులందరూ సభనుండి వెళ్ళిపోయారు.

తర్వాత కమ్యూనిస్టు నాయకులు శ్రీ బిడ్. ఎ అహమ్మద్ లేచి ప్రభుత్వ ఆహార విధానాన్ని తీవ్రంగా విమర్శించారు.

ఆయన ఇలా అన్నాడు.

"రాష్ట్రంలో జీవితావసర వస్తువుల కొరతకు, అధిక ధరలకు ప్రభుత్వం దాదాపు బహిరాదవలసివుంది, కనుక ఆ మంత్రివర్గాన్ని ఆకాశాని కెత్తుతూ పొగిడే మీ ప్రసంగాన్ని వినటానికి మేము సిద్ధంగాలేము. ప్రస్తుత మంత్రివర్గం ఇంకా అధికారంలోవుండే యోగ్యతను నైతికంగా కోల్పోయింది. మంత్రివర్గం రాజీనామా చేస్తే, ఆహార, అధిక ధరల సమస్యలపై ప్రజల తీర్పుకు విలువకలవలసి వుంది. ధాన్యసేకరణ విషయంలోకూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న మొత్తం ధాన్యంలో 25 శాతంకన్నా అధికంగా ప్రభుత్వం సేకరించలేక పోయింది. మిగతా రాష్ట్రాలు ఆహార కొరతకు సంబంధించినంతవరకు. విషయాలను దక్కదిద్దుకుంటున్నాయి మన ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో పూర్తిగా విఫలమైంది."

అహమ్మద్ ప్రసంగిస్తున్నంత సేపూ గవర్నరు నిలబడే వున్నారు. తర్వాత కమ్యూనిస్టు నాయకుని కూర్చోవలసిందిగా గవర్నర్ కోరారు.

తర్వాత అహమ్మద్ సభ నుండి వాకౌట్ చేశారు. ఆయనతోబాటు ఇండిపెండెంట్ సభ్యుల నాయకుడు శ్రీ భగవాన్ సాహీ, రిపబ్లికన్ పక్ష నాయకుడు శ్రీ రహస్ మౌల్ కూడా వాకౌట్ చేశారు. వారితోబాటు కమ్యూనిస్టు, రిపబ్లికన్ పార్టీల సభ్యులు, ఇండిపెండెంట్లు వాకౌట్ చేశారు. ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేసిన పిదప గవర్నర్ ప్రసంగించాడు

సంయుక్త ప్రకటన

ప్రభుత్వ దివాళాకోరు విధానాలకు నిరసనగా తాము వాకౌట్ చేశామని ప్రతిపక్ష సభ్యులు సంయుక్త ప్రకటన కావించారు ప్రభుత్వ ఆహార విధానాలు దొంగ వ్యాపారులకు అధిక లాభార్జనా పరులు స్వార్థానికి వినియోగపడే విధంగా వున్నాయని వారు తమ ప్రకటనలో విమర్శించారు.

ప్రజానీకాన్ని నొక్కి వేసేందుకు శాసన సభను 5 మాసాలపాటు సమావేశం కాకుండా ప్రభుత్వం చేసిందని ప్రతిపక్ష సభ్యులు తమ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ప. బెంగాల్ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం కొనసాగని పరిస్థితి

కలకత్తా, ఫిబ్రవరి 8

పశ్చిమ బెంగాల్ గవర్నర్ మిస్ పద్మజా నాయుడు నేడు ప్రారంభమైన రాష్ట్ర శాసన సభ సంయుక్త సమావేశంలో ప్రతిపక్ష సభ్యుల ఆదుసవాళ్ళమధ్య ప్రసంగించలేక పోయారు.

ఆమె ప్రసంగించటానికి లేవగానే అడ్డు సవాళ్ళు ప్రారంభమైనాయి.

"మీరు నన్ను మాట్లాడనివ్వని కారణంగా నా ప్రసంగాన్ని బల్లలమీద మీ ముందు వుంచుతున్నాను" గవర్నర్ అన్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. సభను ఉద్దేశించి ప్రసంగించకుండానే గవర్నర్ సభను విడిచి వెళ్ళిపోయారు ఆమె బయటకు వెళ్ళుచుండగా ప్రతిపక్ష సభ్యులు "సిగ్గు, సిగ్గు" అని కేకలు వేశారు.

ఆమె ప్రసంగించేందుకు లేవగానే, రాష్ట్రంలో ఆహార పరిస్థితిని దర్శించాలని ప్రతిపక్షాలు కోరినప్పటికి ఎందుకు శాసన సభను ముందుగా సమావేశపర్చలేదో తాను తెలుసుకో గోరుతున్నానని పార్శ్వర్థ ఠాకూర్ అన్నారు.

ఆ మెంబనే పోటీపార్టీనాయకులు శ్రీ జ్యోతిబాసు లేచి, రాష్ట్రంలో పరిస్థితి అధ్వాన్నంగా వుందని, రాష్ట్రంలో 18 మంది శాసన సభ్యులు జైళ్ళలో ఎట్టి విచారణ లేకుండా, దేశ రక్షణ చట్టం క్రింద అరెస్టు చేయబడి వున్నారని అన్నాడు ఆయన గవర్నర్‌ను ఉద్దేశించి ఇలా అన్నాడు

"శాసనసభకు హాజరు కావలిసిందిగా మీరు మంచిన ఉత్తర్వులు జైళ్ళలోని శాసన సభ్యులకు అందాయి. ఈ ఉత్తర్వులో, అంతకు ముందు ఎట్టి విచారణ లేకుండా వారిని నిర్బంధంలో వుంచవలసిందిగా మీరు జారీ చేసిన మొదటి ఉత్తర్వు రద్దవుతుంది. అయినప్పటికీ వారికి శాసనసభకు హాజరయేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు అని ఆయన అన్నాడు.

ఈ అదాయపు పన్ను ఎగవేతలోనాటు ఎగుమతి మెంపుదల పరకాన్ని ఈ వర్తకులు దుర్వినియోగం చేశారు. విదేశ మారకద్రవ్యం నిబంధనలను ఉల్లంఘించారు. దొంగ హుండీలను కొనసాగించారు. అందుచేత వీరిపై భారత శిక్షాస్మృతి 120 బి, 420 465 468 471, 477 సెక్షన్ల క్రింద కేసులు మోపనున్నారు.

హోమ్‌శాఖ కార్యాలయంనుండి అందిన సమాచారాన్నిబట్టి మద్రాసులోని ఈ ఎనిమిది మంది వ్యాపారుల కార్యాలయాలు, గిడ్డంగులపైన, ఆఫీసులపైన దాడులు జరిపి 1 లక్ష రూపాయల గుప్తధనాన్ని, అనేక దొంగ పత్రాలను

8 మంది మద్రాసు బట్టల వర్తకులచే రు 50 లక్షల ఆదాయపుపన్ను ఎగవేత

ఇంకా అనేకరకాల దగాలు, మోసాలకు ఒడిగట్టినట్లు దొంగ పత్రాలలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

సుమారు రూ 50 లక్షల ఆదాయపు పన్ను ఎగవేతతో సహా అనేక అపరాధాలకు ఒడిగట్టిన ఎనిమిదిమంది మద్రాసు బట్టల వ్యాపారస్తులపై ఆర్థిక నేరాల కేంద్రపరిశోధనశాఖవారు దాడులు నడుపుతున్నారు.

నాయకులు శ్రీ హేమంతదేవ్ అన్నారు.

ఆ మెంబనే పోటీపార్టీనాయకులు శ్రీ జ్యోతిబాసు లేచి, రాష్ట్రంలో పరిస్థితి అధ్వాన్నంగా వుందని, రాష్ట్రంలో 18 మంది శాసన సభ్యులు జైళ్ళలో ఎట్టి విచారణ లేకుండా, దేశ రక్షణ చట్టం క్రింద అరెస్టు చేయబడి వున్నారని అన్నాడు ఆయన గవర్నర్‌ను ఉద్దేశించి ఇలా అన్నాడు

"శాసనసభకు హాజరు కావలిసిందిగా మీరు మంచిన ఉత్తర్వులు జైళ్ళలోని శాసన సభ్యులకు అందాయి. ఈ ఉత్తర్వులో, అంతకు ముందు ఎట్టి విచారణ లేకుండా వారిని నిర్బంధంలో వుంచవలసిందిగా మీరు జారీ చేసిన మొదటి ఉత్తర్వు రద్దవుతుంది. అయినప్పటికీ వారికి శాసనసభకు హాజరయేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు అని ఆయన అన్నాడు.

ఉల్‌బ్రిక్ట్ ఈజిప్ట్ పర్యటనపై పశ్చిమ జర్మనీ వితండవాదం

బాన్, ఫిబ్రవరి 11

తూర్పుజర్మనీ కమ్యూనిస్టు నాయకుడు ఉల్‌బ్రిక్టును ఈజిప్టు ఆహ్వానించడం పశ్చిమాసియా పరిస్థితికి ప్రమాదకరమంటూ పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నే డిక్కడ వితండ వాదనకు పూనుకున్నారు.

'ఉద్రిక్త ప్రాంతాలకు' ఆయుధాలు సరఫరా చేయడానికి వీలుగా పశ్చిమజర్మనీ త్వరలోనే పార్లమెంటులో ఒక బిల్లు ప్రవేశ పెట్టనున్నట్లు తెలుస్తున్నది.

పశ్చిమజర్మనీ ఇజ్రాయిల్‌కుసరక అయుధాలను అందజేస్తే ఆ దేశంతో తాము సంబంధాలను తెగతెంపులు చేసుకుంటామని ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రకటించిన విషయం వాస్తవమని విదితమే.

ఐక్య అరబ్ రిపబ్లిక్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించడానికి పశ్చిమ జర్మనీ ప్రతినిధి నిరాకరించారు.

పశ్చిమఆసియా పరిస్థితికి విఘాతం కల్గించే ప్రమాదకరమైన సంఘటన ఇజ్రాయిల్‌తో పశ్చిమజర్మనీ సంబంధాలు కాదనీ, తూర్పు జర్మనీ నాయకుడు ఉల్‌బ్రిక్టును ఐక్యఅరబ్ రిపబ్లిక్ ఆహ్వానించడమేనని కూడా ఆయన అన్నాడు.

ఇజ్రాయిల్‌కు పశ్చిమజర్మనీ రహస్యంగా ఆయుధాలను చేరవేయడం గురించి అడిగిన ప్రశ్నలన్నింటిని ఈయన దాటవేశారనీ, ఈ ఆయుధాల సరఫరానుఆపవలసినదిగా మంత్రివర్గం నిర్ణయించిందా అన్న ప్రశ్నకు కూడా ఆయన సమాధానం చెప్పలేదని రాయిటర్ విలేకరి రాస్తున్నాడు.

కొలంబో ఎన్నికల చట్టం

కొలంబో, ఫిబ్రవరి 8

ఎన్నికలుజరిగే సమయంలో వోటర్లు ఓటింగ్‌లో పాల్గొనడానికి ఎటువంటి ప్రయాణ సౌకర్యాలను ఉపయోగించరాదని చేయబడ్డట్టు కొంత వివాదాన్ని కలుగచేసింది. విదేశాంగశాఖ, రక్షణశాఖ చట్టప్రకారం ఈ చట్టాన్ని విధించింది.

ఎవరైనా యీ చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే వారు నేరస్థులుగా పరిగణింపబడరాదు. పోయినవారం విదేశాంగ, రక్షణ శాఖలకు సంయుక్త ప్రకటనల్లో పోలింగ్ రోజు ప్రభుత్వ రవాణా సౌకర్యాలు ఉంటాయనీవాటిమీదనేకాక ఉద్దు పోలింగ్‌రోజుల్లోనూ నడపవలసినదని ప్రయాణీకులు వాహనాలను వాడకూడదని తెలియచేసింది. వైద్యపరమైనా యితర విషయాలలో అవసరమైతే తప్ప ప్రయాణీకులు వాహనాలు ఉపయోగించడానికి వీలులేదు.

ఆ చట్టంమీద కొన్ని విమర్శలున్నా ఎన్నికల చట్టంకంటే యిదేమంత ఎక్కువయినది కాదని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు.

అమెరికాకు భారత్ బాకీ 2825 కోట్లకు పైగా పెరిగిన వైనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

భారతదేశానికి అమెరికా వివిధ సహాయ పథకాలక్రింద చేసిన సహాయం ఫలితంగా భారతదేశం అమెరికాకు చెల్లించవలసిన బాకీ 2825 కోట్ల 60 లక్షలకు చేరిందని ఇక్కడ అందుబాటులోఉన్న కాకా లెక్కలవల్ల తెలుస్తూవుంది.

ఏ. యల్. 480 పథకం క్రింద భారతదేశానికి సరఫరా చేసిన గోధుమలు ఆహార పదార్థాలకు, అంతర్జాతీయ అభివృద్ధి పథకాల పేరుతో చేసిన సహాయం మూలంగా ఇంత మొత్తం అప్పు తేలింది.

శెనెయ్యాశాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు జనవరి 24 న ముగ్గురి సందాయితీదార్లు కార్యాలయము, ఉన్నత పాఠశాల పైన్సు లేబరేటరీ భవనములకు శంకుస్థాపన గావించారు.

వియత్నాం పరిస్థితిపై భారత ప్రభుత్వ ప్రకటన

పాంపిడో హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఫ్రెంచి ప్రధాని జార్జెస్ పాంపిడోలమధ్య నేడిక్కడ జరిగిన చర్చల అనంతరం ప్రభుత్వ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ వియత్నామ్ పరిస్థితిపై భారత ప్రభుత్వం చేసిన ప్రకటన పట్ల ఫ్రెంచి ప్రధాని జార్జెస్ పాంపిడో తన హర్షాన్ని ప్రకటించారని తెలిపారు.

ఉభయ దేశ ప్రధానులు తమ చర్చలలో అంతర్జాతీయ పరిస్థితిపై సూక్ష్మంగా చర్చించారని తెలుస్తున్నది, శాంతికి భంగంకలగని పద్ధతిలో అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుకోవాలనే భారత ప్రభుత్వ అభిప్రాయాన్ని ఈ చర్చలలో నొక్కి చెప్పటం జరిగింది.

భారతదేశ మూలసూత్రాలయిన శాంతియుత సహజీవనం, అలీనవిధానం, ప్రపంచ ఉద్రిక్తత సడలింపునకు తీసుకోవలసిన చర్యలు మొదలగు విషయాలపై శ్రీ శాస్త్రి పాంపిడోతో చర్చించారని తెలుస్తున్నది.

జెనీవా మహాసభ

సూత్రపాయంగా పాపిడో అంగీకారం

ప్రధాని శ్రీ శాస్త్రితో పాంపిడో నేడిక్కడ జరిపిన చర్చలలో నిమిత్తమున్న వియత్నామ్ పరిస్థితినిగురించి చర్చించటానికి జనీవా తరహా సభను పాల్గొనేంత త్వరలోజరపాలనిభారత ప్రభుత్వం చేసిన సూచనను ఫ్రెంచి ప్రధాని పాంపిడో సూత్రపాయంగా అంగీకరించారు. అయితే ఇటువంటి సభను ఏర్పాటు చేయటానికి చేసే ప్రయత్నాలకు అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం వుందని అన్నారని తెలుస్తున్నది.

వీరి చర్చలలో చైనా ప్రస్తావన కూడా వచ్చినట్లు భావించబడుతున్నది. చైనా ప్రస్తావన ఏ సమస్యపై వచ్చినది తెలియలేదు.

అయితే ఐక్య రాజ్య సమితిలో సమస్యకాన్ని ఏర్పాటు చేయటానికి చైనాతో సహా ఐదు అగ్ర రాజ్యాలు సమావేశం కావాలని ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ చేసిన సూచనపై నేడు చర్చించ లేదని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

భారత, ఫ్రెంచి అధికార వర్గాల మధ్య నేడిక్కడజరిగిన సమావేశంలోభారతదేశఆర్థిక సమస్యలు, తందవర్ ప్రణాళిక, ఆర్థికాభివృద్ధికి భారతదేశంచేసేకృషితదితర విషయాల గురించి విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ స్థూలంగా వివరించారు. భారతదేశం ఆర్థిక రంగంలో సాధిస్తున్న అభివృద్ధిని ప్రత్యక్షంగా చూచే అవకాశం కలిగినందుకు తమ ప్రతినిధి వర్గం చాలా సంతోషిస్తున్నదని ఫ్రెంచి విదేశాంగమంత్రి మార్వేల్ అన్నాడు.

భారతదేశ పర్యటనకు వచ్చిన ఫ్రెంచి

పాంపిడో పాంపిడో వెంట ఆయన పత్నీమణి, ఫ్రెంచి విదేశాంగమంత్రి మార్వేల్, ఫ్రెంచి రాయబారి జీన్ పాల్‌గార్నియర్, అనియా వ్యవహారాలశాఖ డైరక్టర్, తదితర ఉన్నతాధికారులు వున్నారు.

ఫ్రెంచి ప్రధాని జార్జెస్ పాంపిడో గౌరవార్థం ఫ్రెంచి రాయబారి జీన్‌పాల్‌గార్నియర్ నే డిక్కడ విందుచేశారు.

ఈ విందు అన్ని తరగ గాంధి, నెహ్రూలకు తమ శ్రద్ధాంజలి ఘటించటానికి గాను ఫ్రెంచి ప్రధాని పాంపిడో వారి సమాధులుగల రాజఘాట్, శాంతివనాలను సందర్శించారు.

పాంపిడో గౌరవార్థం శ్రీ శాస్త్రి విందు

ఫ్రెంచి ప్రధాని జార్జెస్ పాంపిడో గౌరవార్థం భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నే డిక్కడ విందు ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంలో పాంపిడో మాట్లాడుతూ శాంతియుత సహజీవనం, ఆగ్నేయాసియాలో శాంతి పునఃస్థాపన, అభివృద్ధి గాంచిన దేశాలకు అభివృద్ధిచెందుతున్న వర్తమాన ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలకు మధ్య సంబంధాలను నెరపటాలు చేయడం మొదలగు విషయాలపై ఫ్రెంచి, భారత ప్రభుత్వాల అభిప్రాయాలలో దాలావరకు సన్నిహితం గలదని అన్నాడు.

ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి మాట్లాడుతూ శాంతి, నిరాయుధీకరణలలో భారతదేశానికి ప్రగాఢవిశ్వాసంకలదని ఫ్రాన్సుకూడా ఈ అదర్శాలలోసమ్మతంకలిగివున్న దేశమేనని, ఉభయ దేశాలు ఈ అదర్శాల పరిపూర్తికి కృషి సల్పాలని అన్నారు. విపద అభిప్రాయాలు కలిగివున్న దేశాలు కలిసి మెలిసి జీవించాలి. అది సాధ్యం కూడా అని శ్రీ శా

రేడియో

గురువారం, ఫిబ్రవరి 11
శక 1886 ★ మాఘ 22

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: వందేమాతరం, 6-30 సుప్రభాతం, ప్రసారవిశేషాలు, 6-40 అం. వా: 6-45 భక్తిరంజని: బొమ్మరాజు సీతారామదాసు కృతులు, 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా. 7-15 దక్షరంగం, 7-30 వయొలిన్: 8-00 అం. వా, 8-15 ప్రాంజలి: 8-30 కీర్తనమాల, 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 11-30 లలిత సంగీతం: 11-45 మాధ్యమిక పాఠశాలలకు: 12-15 వార్తలు-వ్యాఖ్యలు: 12-30 హై. రిలే. 1-00 వయొలిన్. 1-30 గానమధ. 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం. 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థుల కార్యక్రమం: 7-0 తె. వా: 7-15 గ్రామస్థులకు. 7-30 ఏల్పు సంగీతం: 7-45 మ.రిలే. 8-30 ధి రిలే: 8-45 లలిత సంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 అంగ్లమున, 9-25 విరామ సంగీతం: 9-30 అం. వా. 10-00 ఎన్. సి. ఎ. జగన్నాథ బాయులు: 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి- జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 వందేమాతరం సుప్రభాతం, కార్యక్రమవివరణ: 6-40 అం. వా: 6-45 వి. రిలే: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె.వా: 7-15 సంకీర్తనం (భక్తిపాటలు): 7-30 నాదస్వరం: 7-45 సంగీతశిక్షణ. 8-00 అం. వా: 8-15 వి. వలె. 8-30 వి. వలె. 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 వి. వలె: 12-15 హై. వి. వలె: 12-30 కార్మికులకు: 1 00 1-00 స్త్రీలకు (ఉర్దూ): 1-30 చిత్రసీమ: 1-40 హిం. వా: 1-50 తె. వా. 2-00 వాతావరణసూచన. సుగీంపంగీత్: 2-10 ఉ. వా: 2-20 సితార్. క్లారినెట్: 2 30 ధ్వని: పాసుగంటి లక్ష్మీనరసి హారావుపై: 3-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము: 6-15 హై. వి. వలె: 7-00 తె. వా. 7-15 హై.వి. వలె: 7-75 మి. రిలే: 8-30 ధి. రిలే: 8-45 స్వరమండల్ వదన: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 పారిశ్రామికరంగంలో శిక్షణ (రూపకం): 10-00 ఇదూల్: 10-30 అం. వా: 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.8 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హైం.ఎ.వలె: 7-45 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)

8-00 హై. ఎ. వలె: 9-00 సమాప్తి:

42.02 మీ (7140 కిలోసై)
(హైద్రాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం 11-45 హై. ఎ. వలె: 12-15 లలిత సంగీతం. 12-30 హై.ఎ.వలె: 1-00 డి. నరోజ: 1-30 హై. ఎ. వలె. 2-01 డి. నరోజ: 2 30 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థులకు: 7-0 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 వనసంగీం: 7-40 విరామసంగీతం. 7-45 హై. ఎ. వలె: 8-30 డి. నరోజ: 8-55 హై. ఎ. వలె: 9-15 డి. రిలే: 9-30 హై. ఎ. వలె: 10-00 వి. భాలసుబ్రహ్మణ్య భాగవతార్: 10-30 హై. ఎ. వలె: 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

40.98 మీ (7320 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మ. ఎ వలె: 7-00 తె. వా: 7-15 సంగీత. మంజరి: 7-30 మ. ఎ. వలె: 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)

41.90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు. 12-30 మ. ఎ. వలె: 1-00 డి. మంజరరాజన్ 1-30 అం. వా: 1-40 గీత మంజరి: 1-50 తె. వా: 2-00 మధురగీతం: 2-10 మ. ఎ. వలె: 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా: 6-05 మ.ఎ.వలె: 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు: వాణిజ్య వార్తలు (అంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ. (తమిళం) 6-35 వయొలిన్: 7-00 తె. వా: 7-15 వీణ. క్లారినెట్: 7-30 డి. సుందరరాజన్: 7-45 రాగం, తానం, పల్లవి: 8-30 శ్రోతలు కోరిన పాటలు: 8-55 ప్రస్తుతాంశం 9-00 అం. వా. 9-15 అంగ్లమున: 9-30 అఖిలభారత దూరక కార్యక్రమం (తెలుగు). 10-00 మ. ఎ వలె: 10-30 అంగ్ల వార్తలు. 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

అమ్మకము

రెండు 1968 మోడల్ నర్కిన్సు వాడ్డిలారీలు మంచి కండిషన్‌లో వున్నవి.

బి. సి. టోర్నా. ట్రంకురోడ్. రాజమండ్రి-1

"Account Test - Executive officers, Part I, II, P.W.D & Zilla Parishad tests - Postal Tuition offered - prospectus Free-Apply. Account Test Institute, Madras-8."



కనిపించుట లేదు

నా కుమారుడు ఏ. పౌలు: 11 సంవత్సరాల వయస్సు: చామన ఛాయ: ఎడమ కన్ను ప్రక్కన గాయం మచ్చ గలదు. కాకినిక్కడు, తెల్లచొక్కా తొడుక్కున్నాడు. 11-1-1965 నుండి కనిపించుటలేదు. ఆచూకీ గాని, లేక స్వయంగా అప్పగించిన వారికి రు 100/ బహుమతి, ఖర్చులు కూడా యిచ్చుకుంటాము.

(సం.) పూజ జకరయ్య,
C/o సింగరేణీకాలరీస్ వర్కర్స్‌యూనియన్
కొత్తగూడెం, ఫోన్ నెం. 67.

సభలు-సమావేశాలు

దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఫిబ్రవరి 11,12 తేదీలలో నెలూరు వర్కింగ్ పెంటు ఫండ్ ఆఫీసులో జరుగుతుంది. రాష్ట్రసమితి కార్యదర్శి వర్గసభ్యుడు శ్రీ జి. యలమందారెడ్డిగారు పాల్గొంటారు.

11 వ తేదీ ఉదయం 10 గంటల నుండి సమావేశము ప్రారంభమౌతుంది. కార్యవర్గ సమావేశం 10వ తేదీ సాయంకాలం 5గంటల నుండి పార్టీ ఆఫీసులో జరుగుతుంది.

సామర్లకోటలో పోటీ కార్మిక సంఘం

పోటీపార్టీనాయకులయత్నం

సామర్లకోట, ఫిబ్రవరి 8

దక్కన్‌సుగర్ అండ్ అల్కాలీకంపెనీకార్మిక సంఘానికి పోటీగా మరొక కార్మిక సంఘాన్ని స్థానికపోటీ పార్టీ నాయకులు శ్రీ వి. గంగాధరం కంపెనీ యజమానులకు వార్తాంశం చేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ గంగాధరం రాజకీయ ఆసుయాయి అయిన ఒక కార్మికుడు దక్కన్ సుగర్ అండ్ అల్కాలీ కంపెనీనుంచి రాగి రేకుముక్కలు దొంగచాటూగా పట్టుకుపోతుండగా పట్టుబడ్డాడు ఆ వ్యక్తిపై శేను మాఫీచేయిస్తే తాము పోటీ కార్మిక సంఘాన్ని స్థాపించగలమని స్థానిక కాంగ్రెసు నాయకులద్వారా శ్రీ గంగాధరం కంపెనీ యజమానులతో బేరం పాగిస్తున్నాడు.

శ్రీ గంగాధరం లోగడ కార్మిక సంఘం సొమ్ము అపహరించిన వేరాకి కార్మికసంఘం నుంచి బహిష్కరిం చ బడ్డాడు.

భారత దేశాల మధ్య సరాసరి ఓడ రవాణా

బొంబాయి, ఫిబ్రవరి 8

బొంబాయి రేవునుండి ఐక్య అరబ్ రిపబ్లిక్‌లోని అలెగాంద్రియా రేవుకు సరాసరి ఓడ రవాణా నేటి రాత్రినుండి ప్రారంభమైంది.

దీనికి ప్రారంభోత్సవంగా ప్రభుత్వ యాజమాన్యానగల భారత నౌకా కార్పొరేషన్ ఓడ విశ్వజ్యోతి నేటిరాత్రి బొంబాయినుండి అలెగ్జాండ్రియాకు బయలుదేరి వెళ్ళింది.

భారత -అరబ్ రిపబ్లిక్‌ల మధ్య జరిగిన ఓడ రవాణా ఒప్పందాన్ని అనుసరించి ఈ రవాణా సర్వీసు ప్రారంభమైంది.

కలకత్తా రేవునుండి కూడా అలెగ్జాండ్రియా రేవుకు ఓడ రవాణా సర్వీసు ప్రారంభమైంది.

భారత నౌకాకార్పొరేషన్‌కు చెందిన మరొక ఓడ "విశ్వమధర" అరబ్ రిపబ్లిక్ వెళ్ళడానికి ఒక వారంక్రితం కలకత్తా రేవునుండి కొచ్చిన్ రేవుకు బయలుదేరి వెళ్ళింది.

దక్షిణాదిని హిందీ వ్యతిరేక ఆందోళన కొనసాగింపు

మద్రాసు, ఫిబ్రవరి 9

ఇక్కడ జరుగుతున్న హిందీ వ్యతిరేక ఆందోళన ప్రదర్శనల సందర్భంలో పోలీసులు లాకాలాల విద్యార్థి సంఘ అధ్యక్షుడు యం. యన్. రవిచంద్రన్‌తోపాటు 13 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. ఈ రోజు ఉదయం మౌంట్ రోడ్డులోవున్న పోస్టాఫీసువద్ద పికెటింగ్ ప్రారంభించడంతో యీ అరెస్టులు జరిగాయి

హిందీ వ్యతిరేక ఆందోళనసంఘం యీ రోజు. రేపు పికెటింగ్ ప్రారంభిస్తామని ప్రకటించింది. విద్యార్థులు హిందీవ్యతిరేక నినాదాలిచ్చారు. పోస్టాఫీసువద్ద పోలీసుల బందోబస్తు ఎక్కువగావుంది. మౌంట్‌రోడ్డునుండి రవాణా మార్గాన్ని మళ్ళించవలసి వచ్చింది. బస్సు నాయకుల దళాలతో మూడు అగ్నిమాపక దళాలతో బందోబస్తు చాలా యేర్పాటుగా వున్నది. విద్యార్థులు శాంతియుతంగా నినాదాలు యిస్తూ పోస్టాఫీసు వద్దకు వూరేగింపుతో వచ్చారు.

దక్షిణ ఆర్కాటు జిల్లా - ఎల్లాపురంలో హిందీ వ్యతిరేక ప్రదర్శనలో నాల్గోన్న విద్యార్థులమీద పోలీసులు లాఠీఛార్జీ చేసారు 14 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ప్రదర్శకులు కాంగ్రెస్ జెండాని తగులబెట్టి పోస్టాఫీసు బోర్డులను నాశనం చేశారు.

కోయంబత్తూరు

కోయంబత్తూరు, ఫిబ్రవరి 8

ఇక్కడకు 60 మైళ్ళ దూరంలోవున్న ఈరోడ్ పట్టణంలో 500 మందిగల హిందీ వ్యతిరేక ప్రదర్శకులమీద పోలీసులు లాఠీఛార్జీ చేశారు. ప్రదర్శనవద్దవున్న పోలీసు డిప్యూటీ సూపర్నింటెండెంటుమీద ప్రదర్శకులు రాళ్ళు విసరడంతో యీ లాఠీఛార్జీ చేయవలసి వచ్చింది.

రాళ్ళు విసిరిన వరిలో సూపర్నింటెండెంటుతో సహా యిద్దరు పోలీసులు గాయపడ్డారు. లాఠీఛార్జీలో అనుగురు గాయపడ్డారు. కొంతమంది విద్యార్థులు అక్కడ వున్న రైల్వే స్టేషన్‌లో ప్రవేశించి రైలు పెట్టెల మీద. ఇంజన్ల మీద రాళ్ళువిసిరారు. పోల్లాచినుండి వలసి పోతున్న రైలుబండిని ఆపివేశారు. విశాలాక్షి భారతీకళాశాలలో 280 మంది విద్యార్థినులు లాంఛనంగా నిరాహార దీక్ష పూని కాలేజీ నుండి బయటికి వచ్చారు.

కోయంబత్తూరు నగరంలో రవాణా బండ్ల మీద రాళ్ళు విసరి, పార్టీ జెండాలను తగులబెడుతూ విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు.

కట్టూర్ వద్ద పోలీసులు దాదాపు 500 మంది మీద పోలీసులు కేసులు పెట్టారు.

విశ్వవిద్యాలయాల విద్యార్థులు యితర కళాశాల విద్యార్థులకు నగరంలో హర్తాళ్ కు పిలుపు యిచ్చిన సందర్భంలో 600 హోటళ్ళు. యితర షాపులు మూసివేశారు. బజార్‌లో సామాన్యమైన, వస్తువుల అంగళ్ళుకూడా మూసివేశారు. మున్నేట్రకజగం. కమ్యూనిస్టు పార్టీలకు సంబంధించిన 12 వేలమంది మిల్లు. ఇంజనీరింగ్ పరిశ్రమల కార్మికులు యీరోజు పనికి హాజరుకాలేదు.

కళాశాల విద్యార్థులు తరగతులకు హాజరు కాలేదు. చాలా తక్కువ సంఖ్యలో స్త్రీల కళాశాలలో మూడు మాత్రం పని చేసాయి. నగర వివిధ ప్రాంతాలలో పోలీసులు రక్షణ కోసం అన్ని విద్యా సంస్థల ముందు తాపాలా కాస్తున్నారు. ముఖ్యమైన రెండు మార్కెట్టులలో యే వస్తువు దొరక లేదు. పొల్లాచి నుండి వచ్చిన వార్తాప్రకారం హర్తాళ్ విజయవంతమైందని తెలిసింది.

ఫిబ్రవరి 5 నుండి 15 రోజులపాటు యీ జిల్లాలో 144 సెక్షన్ విధించారు.

ఉపకమండలం

హిందీ వ్యతిరేక నినాదాలు యిచ్చినందువల్ల పోలీసులు 11 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. పీలగిరి కలెక్టరువద్దకు విద్యార్థులు కొంతమందివెళ్ళి శాంతియుతంగా ఫిబ్రవరి 10 న వూరేగింపు జరుపుకుంటామని చెప్పి అరెస్టయిన విద్యార్థులను విడుదలచేయించారు.

వెల్లూరు

20 మంది విద్యార్థులు రైలును ఆపాలన్న ప్రయత్నం చేస్తున్నందువల్ల వారిని మల్యేశ్వర రైలుస్టేషన్‌లో నిర్బంధించి వచ్చిందని ఉత్తర ఆర్కాటు పోలీసు సూపర్నింటెండెంటు పి. టి. ఐ విలేకరితో చెప్పారు.

తంజావూరు

స్థానికకళాశాల విద్యార్థులుచేస్తున్న నిరాహారదీక్ష శాంతియుతంగా జరిగింది. కళాశాలకు ఎవ్వరూ హాజరుకాలేదు.

తిరునల్వేలి

హిందీ వ్యతిరేక ఆందోళన పలితంగా మూసిన స్థానికకళాశాల యీ రోజు తెరవరాదు. నాలుగు కళాశాలల్లో ఒక కళాశాలకు 50 శాతం విద్యార్థులు హాజరయ్యారు. మిగతా మూడు కళాశాలలు మామూలుగా పనిచేస్తున్నాయి.

సేలం

1800 మంది కళాశాల విద్యార్థులు కళాశాలకు హాజరుకాలేదు. శారదా కాలేజీలో మాత్రం సమ్మె జరగలేదు. కాని కాలేజీ ఆవరణలో 40 మంది విద్యార్థులు నిరాహార దీక్ష వహించారు.

తిరుచిరాపల్లి

సెంట్‌జోసెఫ్ కళాశాల ముందు వెయ్యి మంది విద్యార్థులు శాంతియుతంగా కూర్చొని పికెటింగ్ చేస్తున్నారు. తరగతులు మూసివేసే వరకు నిరాహార దీక్ష పూనడానికి నిశ్చయించుకొన్నారు.

మదురై

హిందీ వ్యతిరేక ఆందోళన దృష్ట్యా మధురలో జనవరి 25 నుండి కళాశాలలు మూసివేశారు. ఈ రోజు మరలా ప్రారంభించారు. స్త్రీల కళాశాలలు రెండిటికి తప్ప తతిమ్మా కళాశాలకు విద్యార్థులు హాజరుకాక పమ్మె ప్రారంభించారు అక్కడవున్న విద్యార్థి నాయకులొకరు విలేకరులతో మాట్లాడుతూ, జనవరి 25 న ఆందోళన సందర్భంలో విద్యార్థులమీద పెట్టబడిన శేసులపై న్యాయ విచారణ జరిపేవరకు, అధికార భాషగా హిందీని తొలగించేవరకు సమ్మెజరుగుతుందని అన్నాడు. స్థానిక హైస్కూలు విద్యార్థులు ప్రభుత్వ బస్సులకాదనిని రాళ్ళతో కిటికీ గ్లాసులను పగులగొట్టారు.

మద్రాసు

మద్రాసులో ఇటీవల యేర్పడిన విద్యార్థుల హిందీ వ్యతిరేక ఆందోళన సంఘం ఒక ప్రకటనచేస్తూ, 9-10 తేదీలలో, నిర్ణయించిన పోస్టాఫీసులవద్ద పికెటింగ్ చేయడానికి కార్యక్రమం తీసుకొన్నామని ప్రకటించారు. రాష్ట్రంలో ప్రయాణంచేస్తున్న అన్ని రైళ్ళను ఫిబ్రవరి 11 న ఆపుతామనిగూడా ఆ ప్రకటనలో అన్నారు. మద్రాసులో ఫిబ్రవరి12న సంపూర్ణ హర్తాళ్‌కుగూడా పిలుపు నిచ్చారు.

మద్రాసు స్టాన్లీ కిల్పాక్ వైద్యకళాశాలల విద్యార్థులు మద్రాసు యితర కళాశాల విద్యార్థులను విదారించి సమ్మెకు తేదీ నిర్ణయించడంచేశారు

మద్రాసు రాష్ట్రంలో యితర జిల్లాలలో హిందీ వ్యతిరేక ఆందోళన, విద్యార్థి సమ్మెలు జరుపబడుతున్నాయి.

మైసూరులో నిరాహారదీక్ష

బెంగుళూరులో శాసన సభా భవనం ఎదుట నేడు ముగుసు విద్యార్థులు హిందీ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా నిరాహారవ్రతం ప్రారంభించారు. వీరు రెండు రోజులపాటు నిరాహార వ్రతం చేస్తారు. దళాల వారీగా నిరాహార వ్రతాన్ని తమ కోర్కెలు సాధించదలచే వరకు కొనసాగిస్తామని విద్యార్థులు ప్రకటించారు. దేశంలోని 14 భాషలను అధికార భాషలుగా గుర్తించాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.

శాంతియుత పద్ధతులో కాశ్మీర్ వివాదపరిష్కారం

పాంపిడో వివరణ

కరాచీ, ఫిబ్రవరి 8

"కాశ్మీర్ వివాదాన్ని శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకొనటానికి ప్రయత్నించాలని అదేఉచితమైన పద్ధతని తమ ప్రభుత్వం భావిస్తున్నట్లు" ఫ్రెంచిప్రధాని జార్జి పాంపిడో నిన్న భారతదేశానికి బయలుదేరే ముందు కరాచీలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

పాకిస్తాన్‌లో, పాంపిడో మూడురోజుల అధికార పర్యటన నేటితో ముగిసింది.

ఈ సందర్భంలో నే డిక్కడ జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

కాశ్మీరు వివాదం విషయమై అయనను పత్రికా విలేకరులు ప్రశ్నించగా, కాశ్మీరు సమస్య వంటి తీవ్రమైన వివాదం ఉత్పన్నమవటం దురదృష్టకరమని. అది దక్షిణాసియా శాంతి భద్రతలకు హానికరమని అన్నారు.

ఆల్జీరియా విషయంలో ఫ్రాన్సు తన తట తాను అమలు జరిపిన స్వయం నిర్ణయ సూత్రాన్ని కాశ్మీర్ వివాద పరిష్కారానికి గాను అమలు జరపాలని చేసే ప్రతిపాదనను ఫ్రెంచి ప్రభుత్వం జరపదుస్తుందా అని పాకిస్తాన్ విలేకరులు ప్రధాని పాంపిడోని ప్రశ్నించారు. అయితే ఆయన దానికి సూటిగా సమాధానం చెప్పకుండా దాటవేశారు. కాశ్మీర్ వివాదంపై ఫ్రాన్సు దృక్పథాన్ని ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలి సమావేశాలలో పలుమార్లు స్పష్టీకరించడం జరిగిందని అన్నారు.

భారత - పాకిస్తాన్‌ల సరిహద్దు వివాదం గురించి పాంపిడో సమాధానంచెబుతూ, సరిహద్దు వివాదాలతోసహా అన్నివివాదాలు శాంతియుత పద్ధతులద్వారా పరిష్కారం చేసుకోవాలని ఫ్రాన్సు అభిప్రాయమని చెప్పారు.

ఐరాపక్షం పోటీగా మరొక ప్రమంద సంస్థను ఏర్పాటుచేయాలని చైనా ప్రధాని చౌఎన్‌లై చేసినసూచనపై ప్రశ్నకుసమాధానం చెపుతూ, ఒకటికిమించి అనేక ప్రమంద సంస్థలు పనిచేయటం అవరణీయమే అసాధ్యమని తాను భావిస్తున్నానని పాంపిడో అన్నారు. ఇతరకంటె ఇప్పుడున్న ఐక్యరాజ్యసమితిలో అన్ని అగ్రరాజ్యాలకు సభ్యత్వంపై చేటల్లు చూపడం ద్వారా ఐక్యరాజ్యసమితిలో నిజమైన ఐక్యతను సాధించాలని అన్నారు.

పత్రికా విలేకరుల సమావేశం ప్రారంభమయ్యే ముందు అయూబ్‌ఖాన్ పాంపిడోల మధ్య జరిగిన చర్చలపై ఒక సంయుక్త ప్రకటన వెలువడింది.

ఈ ప్రాంతంలో కాశ్మీర్ సమస్య వల్ల ఉద్రిక్తత ఏర్పడిందని, ఈ వివాదం న్యాయంగా పరిష్కారం కాగలదని ఆశిస్తున్నామని అయూబ్‌ఖాన్, పాంపిడోలు తమ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

పాకిస్తాన్ ఆర్థికాభివృద్ధికి ఫ్రాన్సు సహాయ సహకారాలనందివ్వగలదని పేర్కొనటం జరిగింది. ఉభయదేశాల ఆర్థిక రంగాలకు సంబంధించి ఇచ్చిపుచ్చుకొనే పరస్పరసహకార కార్యక్రమాలను ఇతోధికం చేయాలని, ఉభయులు అంగీకరించారని, అంతర్జాతీయ పరిస్థితిని సమీక్షించామని సంయుక్త ప్రకటనలో వివరించబడింది. ఉభయదేశాల మధ్య ఇటీవలి సంవత్సరాలలో పెంపొందిన సద్భావవృద్ధి పట్ల అయూబ్‌ఖాన్ పాంపిడోలు సంతృప్తిని వెల్లడించారని తెలిసింది.

ఉభయదేశాలు పరస్పర సాంస్కృతిక బృందాల పర్యటనలను ఏర్పాటుచేసుకోవాలని, సాంకేతిక సహకారాలను ఇతోధికం చేయాలని ఇందుకు సంబంధించిన ఒప్పందాలు చేసుకొనేందుకుగాను త్వరలోనే సంప్రతింపులు ప్రారంభించాలని ఉభయులు అంగీకరించినట్లు సంయుక్త ప్రకటనలో వివరించబడింది.

ఇందిరా గాంధీ మాస్కో రాక

విమానాశ్రయంలో ఘనస్వాగతం

మాస్కో, ఫిబ్రవరి 8

భారత సమాచార శాఖామంత్రి శ్రీమతి ఇందిరా గాంధి రెండురోజుల పాటు మాస్కోలో పర్యటనకు లండన్ నుండి నేటి రాత్రి ఇక్కడికి చేరారు

సోవియట్ సాంస్కృతిక సంబంధాలకమిటీ చైర్మన్ రోమనోవ్‌స్కీ, సోవియట్ ఉపమంత్రి లాపిన్, సోవియట్‌లో భారత రాయబారి శ్రీ కౌల్, తదితర సోవియట్ భారత ఉద్యోగులు షెర్మెట్యెవ్ విమానాశ్రయంలో ఆమెకు ఘనస్వాగత మిచ్చారు.

శ్రీమతి ఇందిర విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ నెహ్రూ స్మృతి ప్రదర్శన ప్రారంభోత్సవానికి తానుమాస్కోలో వుండటానికి సంతోషిస్తున్నానన్నారు. అంతేగాక భారత-సోవియట్ ఆర్థికసహకార దశమ వార్షికోత్సవం సమయంలో ఈ ప్రదర్శన జరిగడంవల్ల తాను మహదానందం పొందుతున్నానని ఆమె అన్నారు.

"శీతాకాలంలో మాస్కో సందర్శన నాకు కుతూహలంగా వుంది. శీతల వాతావరణాన్ని నేను అభిమానిస్తాను. ఇది రమణీయంగా వుంటుంది" అని ఆమె అన్నారు.

శ్రీమతి ఇందిర ఇక్కడ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి బ్రెజ్నెవ్, విదేశాంగమంత్రి గ్రోమికోలను కలుసుకొని సంభాషిస్తారు.

శ్రీమతి ఇందిరా బహుశా రేపు సోవియట్ అధ్యక్షులు మికొయాన్‌ను కలుసుకొనవచ్చునని శ్రీ కౌల్ చెప్పాడు.

సోవియట్ మిత్ర ప్రజాసీకానికి భారతీయ మిత్రుల సందేశాన్ని గురించి టాస్ విలేకరి అడుగగా ఆమె ఇలా అన్నారు."

"ప్రతి వర్యాయమూ నేను ఇక్కడికి వచ్చే ఉన్నుడు సోవియట్ ప్రజాసీకానికి భారతీయ ప్రజల అభినందనలను వెంటగొనివస్తున్నాను మన మైత్రిసహకారాలు మరింతగా పెంపొందగలవని నేను ఆశిస్తున్నాను"

గారడీ ప్రదర్శన ఏర్పాటుచేయలేదనే కోపంతో హత్య

కలకత్తా, ఫిబ్రవరి 8

నిన్నటి కలకత్తాలో సరస్వతీ పూజా సందర్భంగా జరుపుకుంటున్న సందర్భంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో ఒక గారడీ ప్రదర్శనం యేర్పాటు చేయడానికి యిష్టపడని ప్రదర్శకుడిని నేడుకాల్చివేశాడు ఈ ప్రదర్శననిర్వహిస్తున్న వారి మధ్య అభిప్రాయభేదాలు వున్నందున ఈ సంఘటన జరిగిందని పోలీసులు అంటున్నారు.

సరిహద్దుల్లో ముగ్గురు పాక్ అక్రమ ప్రవేశదార్ల వధ

జమ్మూ, ఫిబ్రవరి 8

భారత పాక్ సరిహద్దుల్లో నౌషెరాంగంలో గత శుక్రవారం సాయంత్రం భారత గస్తీదళానికి, పాక్ సైనికులకూ మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు పాక్ అక్రమ ప్రవేశదార్లు మరణించినట్లు నేడిక్కడ అధికార వార్తలందినట్టి తెలుస్తున్నది.

గత శుక్రవారంనాడు సాయంత్రం సదు మంది పాక్ పౌరులు పాకిస్తాన్ సైనికుల సహాయంతో యుద్ధ విరమణ రేఖను దాటి నౌషెరా రంగంలోని దక్షిణ ప్రాంతంలో పండోరీ గ్రామం వైపుగా కదలి వచ్చారు. వీరిని భారత గస్తీదళం హెచ్చరించడంతోనే వారు కాల్పులకు పూనుకొన్నారు. దీనితో భారతీయ గస్తీదళం ఎదురు కాల్పులు ప్రారంభించి ముగ్గురిని వధించింది. మిగిలిన వారు చీకటిలో తప్పుకొని పారిపోయారు.

అదేరోజు సాయంత్రం పాక్ సైనికులు శేలికరకం సరకుసామాగ్రికోసం, మోర్టార్లతోను భారత గస్తీ స్థావరం మెంథార్ సమీపంలో ఒక గంటపాటు పైగా ఈ రెండువేల కొండలకు పైగా కాల్పులు సాగించారు.

పాక్ సైనికులు గత ఏడురోజులుగా యుద్ధ విరమణరేఖ పొడవునా కందకాలు నిర్మిస్తున్నారు. ఈ వారంలో వారు 23వేల రౌండ్ల పైగా కాల్పులు జరిపారు. యుద్ధవిరమణరేఖ ఉల్లంఘనలకు సంబంధించి 51 ఫిర్యాదులు ఐ. రా. సం. పరిశీలకులకు అందజేయబడ్డాయి.

అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

84 మంది ప్రయాణీకుల దుర్మరణం

న్యూయార్క్, ఫిబ్రవరి 9

84 మంది ప్రయాణీకులను గొని పోన్న ఒక అమెరికా విమానం అంతరమధ్యంలో ప్రేలి కాలిపోయి అట్లాంటిక్ సముద్రంలో కూలిపోయింది.

ఈ విమానం కెన్నెడీ అంతర్జాతీయ విమానాశ్రయంనుండి బయలుదేరిన కొద్దిసేపటికే కంట్రోలు టవర్‌తో దాని సంబంధాలు తెగిపోయాయి.

ఈ సంవత్సరం అమెరికాలో జరిగిన ఘోర విమానప్రమాదాల్లో ఇదిమూడవది గతమాసంలో కాన్సాస్‌లో జరిగిన విమాన ప్రమాదంలో 27 మంది మరణించారు.

మూడు రోజుల క్రితం ఎడెన్ నగర ప్రాంతంలో విమానంకూలి పోవడం పలితంగా 87 మంది ప్రయాణీకులు మరణించారు.

ఘనాలో మాజీ మంత్రులకు ఉరిశిక్ష

దేశద్రోహానికి కుట్రచేశారని ఆరోపణ

అక్రా, ఫిబ్రవరి 8

దేశద్రోహానికై కుట్రచేశారనే ఆరోపణ మీద ఇద్దరు మాజీమంత్రులకూ, మరిముగ్గురికి నేడిక్కడ మరణశిక్ష విధించబడింది.

నిందితులందరూ చివరివరకూ తాము నిర్దోషులమనే ప్రకటించారు.

12 మందితో ఏర్పడిన జూరీ నాలుగునెలలు విచారణ జరిపి అయిదుగురినీ దోషులని నిర్ధారణ చేసింది.

నిందితులకు వురిశిక్ష విధించారు.

మాజీ సమాచారమంత్రి కాసియా ఆదమాఫియో, మాజీవిదేశాంగమంత్రి ఆకో అజీ, పాలకపార్టీ అయిన కన్వెన్షన్ పీపుల్సుపార్టీ మాజీ కార్యనిర్వాహకుడు హ్యూ హోలేసీమోకోఫీ క్రాబ్బే, ప్రతివక్ష మాజీసభ్యుడు రాబర్ట్ బెంజమిన్ ఓచెర్, మాజీ ప్రభుత్వోద్యోగి జోసెఫ్ యా మనూలు ఈకేసులో నిందితులు.

1963 డిసెంబరులో స్పెషల్ కోర్టు ఓచెర్, మనూలకు మరణశిక్ష విధించి మిగిలిన వారిని విడుదల చేసింది. ఆ విచారణ 51 రోజులు జరిగింది. తీర్పువిచ్చిన రెండురోజుల తర్వాత ఆ నాటి మన చీఫ్‌జస్టిస్ సర్ అర్కు కోర్సా నియామకాన్ని అధ్యక్షుడు క్వామే నుక్రుమా రద్దుచేశారు.

తర్వాత పార్లమెంటు ఆమోదముతో ఆ కోర్టు నిర్ధారణనూ, తీర్పునూ రద్దుపరచి పునర్విచారణకు ఆదేశాలిచ్చారు.

సూజర్ బెదిరింపు పట్టి అఖాండమట

ఇజ్రాయిల్ అధికార్ల ప్రకటన

జెరూసలెం, ఫిబ్రవరి 8

ఇజ్రాయిల్‌కు అయుధాల నివ్వడంమానకపోతే దౌత్య సంబంధాలను తెంచివేస్తానంటూ తూర్పుజర్మనీ అధ్యక్షుడు వాల్టర్ ఉల్బ్రిచ్ సీనిబెదిరింపడం పట్టి "బ్లాక్ మెయిల్" తప్ప వేరుకాదని (అదిరింపు లాభం పొందడం) నేడు ఇజ్రాయిల్ అధికారులు వర్ణించారు.

పశ్చిమ జర్మనీలోని ఇజ్రాయిల్ రాయబారి ఎస్. షీనార్‌ను ప్రభుత్వసంప్రదింపులకై వెనక్కి రప్పించింది. అయన విదేశాంగమంత్రి శ్రీమతి గోల్డామీర్‌తోనూ, విదేశాంగశాఖ ఉన్నతాధికారులతోనూ ఆయననేడు చర్చలు జరిపారు.

ఇజ్రాయిల్‌కు అయుధాల సరఫరా సాగినట్లయితే జర్మనీతో రాయబార సంబంధాలు తెగతెంపులు చేసుకొంటామని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నిన్న క్రితంరోజు దృఢంగా తానూ నమ్మకస్తుస్తున్నానని అధ్యక్షుడు వెన్ బెలా నాజర్‌కు తంతిమంత్రి నట్లుమధ్యప్రాచ్య వార్తాసంస్థలోట్టాడిచ